సమావేశము - II
వాల్యూము - III
సం. 4

వెల : రూ. 6-00
18 నవంబర్, 2014
మంగళవారము,
(శక సం. 1936,
కార్తీకం - 27)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | సభా కార్యక్రమము | ... | 1 |
| 2. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | ... | 3 |
| 3. | సభా కార్యక్రమము<br>వాయిదా తీర్మానాల అనుమతి గురించి | ... | 5 |
| 4. | 2014-2015 సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)<br>గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు | ... | 6 |
| 5. | సభా కార్యక్రమము | ... | 6 |
| 6. | కోత తీర్మానముల ప్రతిపాదన | ... | |
| 7. | సభా కార్యక్రమము (కొనసాగింపు) | ... | 12 |
| 8. | ప్రభుత్వ తీర్మానము<br>కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల సస్పెన్షన్ గురించి | ... | 13 |
| 9. | సభా కార్యక్రమము (కొనసాగింపు) | ... | 14 |
| 10. | తెలంగాణా రాష్ట్రంలో క్రీడాకారులను ప్రోత్సహించడం గురించి | ... | 15 |
| 11. | ప్రభుత్వ తీర్మానము<br>వివిధ క్రీడారంగాల్లో ప్రతిభ, నైపుణ్యం కనబరచిన క్రీడాకారులకు శాసన సభ్యులు అభినందనలు తెలుపుట గురించి | ... | 17 |
| 12. | 2014-2015 సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)<br>గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై చర్చ | ... | 18 |

# తెలంగాణ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూధనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | డా.వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి టి. సుశీల |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి ఎ. చంద్రభాగ |
| | | శ్రీమతి వి. ఎన్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

## (రెండవ సమావేశము – పదమూడవ రోజు)

## మంగళవారము, నవంబరు 18, 2014

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

**10.00 ఉ.**

### సభా కార్యక్రమము

MR. SPEAKER: Question Hour.

(సభ ప్రారంభం కాగానే బిజెపి సభ్యులు లేచి అర్హులైన పేదలకు పింఛన్ వెంటనే ఇవ్వాలి అనే ప్లకార్డులను ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు.)

డా. కె. లక్ష్మణ్ (ముషీరాబాద్) (మైక్ లేకుండా) : అధ్యక్షా, అర్హులైన పేదలకు పింఛన్ వెంటనే ఇవ్వాలి. పింఛన్ రాక ప్రజలు చాల ఇబ్బందులు పడుతున్నారు, రోజుకు ముగ్గురు లేదా నలుగురు మంది పింఛన్ రాలేదని ప్రజలు చనిపోతున్నారు, ఇది చాలా ముఖ్యమైన విషయం. నిన్న మంత్రిగారు అర్హులైన పేదలందరికి ఇస్తామని చెప్పారు కానీ, వారికి పింఛన్‌లు ఇవ్వడం లేదు. హైదరాబాదులో 4 లక్షల మంది ప్రజలు ఎన్‌రోల్ చేసుకున్నారు, అదేవిధంగా రాష్ట్ర మొత్తం మీద 40 లక్షల మంది ప్రజలు ఎన్‌రోల్ చేసుకున్నారు. 4లక్షల మందికి మాత్రమే పింఛన్ వచ్చింది. చాలా వరకు అప్లికేషన్‌లను తిరస్కరించారు. ఈ విషయం మీద మొము అడ్జర్న్‌మోషన్ ఇస్తున్నాం, ఈ అంశం మీద చర్చకు ప్రభుత్వం అవకాశం ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్: చాలా ముఖ్యమైన ప్రశ్నలున్నాయి. మనం బిఏసిలో క్వశ్చన్ అవర్ సజావుగా జరగాలని నిర్ణయించుకోవడం జరిగింది, కానీ రోజు రెండు, మూడు క్వశ్చన్‌ల కంటే ఎక్కువగా చర్చించలేక పోతున్నాము. ప్లీజ్ కోపరేట్.

(కాంగ్రెస్ సభ్యులంత లేచి నిలబడి నల్ల బ్యాడ్జీలతో తమ నిరసనను తెలియజేస్తు, నినాదాలు చేస్తు రాష్ట్రంలో రాజ్యంగం ఎక్కడ? పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న టిఆర్ఎస్ పార్టీలో నీతి ఎక్కడ? సిఎమ్ డౌన్,డౌన్. సంతలో పశువులను కొన్నట్లు సిఎమ్ గారు ఎమ్ఎల్ఏలను కొంటున్నారు. పార్టీ ఫిరాయింపులు ప్రోత్సహించడానికి శాసనసభను వేదికగా చేసుకోవడం దారుణం, మహాదారుణం. సిఎమ్ డౌన్,డౌన్. అనే ప్లకార్డులను ప్రదర్శించారు.)

కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఒక సభ్యుడు: అధ్యక్షా, ప్రజాస్వామాన్ని కాపాడాల్సిన భాధ్యత మీ ముందు ఉన్నది. ముఖ్యమంత్రిగారు పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేసే విధంగా ఈ ప్రభుత్వం పని చేస్తుంది. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాజ్యాంగ ఉల్లంఘన చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఈ అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను వాయిదా వేసి పార్టీ ఫిరాయింపులపై చర్చించే అవకాశాం ఇవ్వాలి. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది.

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ నం.316. మినిస్టర్ ఫర్ ఇరిగేషన్.

శ్రీ టి. హరీశ్‌రావు (శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి): అధ్యక్షా, ఇది రైతుల యొక్క అప్పులకు సంబంధించిన అంశం. ప్రతిపక్షనాయకులను, పెద్దలు జానారెడ్డిగారిని సభ సజావుగా జరుగుటకు సహకరించాలని కోరుతున్నాను. ఇది సభకు సంబంధం లేని అంశం దానిని పలుమార్లు లేవనెత్తి సభకు అంతరాయం కలిగించొద్దని వారిని కోరుతున్నాను.

శ్రీ కె.జానారెడ్డి (నాగార్జునసాగర్): అధ్యక్షా, ఫిరాయింపుల విషయంపై నిన్న కూడా మా సభ్యులు అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను ఇచ్చారు, ఈ రోజు కూడా అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను ఇచ్చారు. దానిని వెంటనే టేకప్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యంగా నిన్న సభలో మాట్లాడిన సందర్భంలో కొందరు సభ్యులు అవునా, కాదా అనే విషయాన్ని రికార్డ్‌లలో చూడాలని కోరుతున్నాను. అపోజిషన్ సభ్యులు కూడా పార్టీలు మారారని నిన్న సభలో సభ్యులు మాట్లాడారు. ఆ విషయం నిజమే, నేను 1989లో ప్రభుత్వ పక్షంలో ఉండి పొలిట్ బ్యూరో సభ్యునిగా నిరాకరిస్తూ, శాసనసభ సభ్యుడిగా ఉండి నేను శాసనసభ సభ్యత్వానికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి, ఆ తరువాత సంవత్సరంలో నేను పార్టీలోకి చేరినటువంటి విషయాన్ని సభకు గుర్తు చేస్తున్నాను. అదేవిధంగా జీవన్‌రెడ్డి మరియు ఇతర సభ్యులు అప్పటి ప్రభుత్వం రద్దయిన తరువాత సభ్యులుగా లేనప్పుడు మాత్రమే వేరే పార్టీలోకి మారడం జరిగింది. అదేవిధంగా ఎవరైన పార్టీలో ఉండి సభ్యత్వానికి రాజీనామ చేయకుండా వెళ్లినట్లయితే .

శ్రీ టి. హరీశ్ రావు: అధ్యక్షా, సభకు సంబంధం లేనటువంటి అంశం. ఇది స్పీకర్ గారి దగ్గర ఉన్నది. దీనిపై సుప్రీమ్ కోర్టు జడ్జిమెంట్ ఉన్నది. గౌరవ సభ్యులకు కావాలంటే ఒక కాపీని కూడా పంపిస్తాం. ఇటువంటి మీ పరిధిలో ఉన్న అంశంపైన మాట్లాడే హక్కు గానీ, ప్రశ్నించే హక్కు గానీ సభ్యులకు లేదు. మీకు జ్యుడిషియల్ పరంగా రాజ్యాంగాధికారాలు కల్పించబడ్డాయి, అది మీ కోర్టులో ఉన్నటువంటి అంశాన్ని ఇక్కడ ప్రస్తావించడం సరికాదు. ఒక అంశం మీద మీరు కోర్టుకు వెళ్తామని నిర్ణయించుకున్నట్లు పేపర్ లో చదివాను. That is an opportunity. మీరు ఏదైనా విషయాన్ని స్పీకర్ గారి తెలియజేయాలనుకుంటే చెప్పండి. ఈ అంశం మీద మీరిక్కడ మాట్లాడం కరెక్టు కాదు, వారు పెద్దలు, విజ్ఞులు అని అర్థం చేసుకుంటారాని భావిస్తున్నాను.నేను కూడా ఆ అంశంపై మాట్లాడానికి చాలా ఉన్నప్పటికి, ఆ విషయం మీ దగ్గర ఉన్నందున నేను మాట్లాడటం భావ్యం కాదు. క్వశ్చన్ అవర్ చాలా ముఖ్యమైంది. మేము ప్రతిరోజు కూడా సమధానాలు చెప్పడానికి సిద్ధమై వస్తున్నాము. సభ్యులందరూ తమ నియోజక వర్గాలలోని ప్రజల సమస్యలను ప్రస్తావించాలని కోరుకుంటున్నారు. ప్రతిపక్ష సభ్యులందరూ కూడా సభను, క్వశ్చన్ అవర్‌ను సజావుగా జరిగే విధంగా సహకరించాలని మీ ద్వారా నేను కోరుతున్నాను.

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, మీ ముందర ఉన్నటువంటి అంశం గురించి జ్యుడిషియల్‌గా ఏమి చేస్తున్నామో మీకు చెప్పడం జరిగింది. ఇక్కడ నేను ఆ విషయం గురించి చెప్పడం లేదు. పార్టీ ఫిరాయింపుల చట్టం, రాజ్యాంగం ఉల్లంఘన, చట్టం అమలు కానీ తీరు ఈ రాష్ట్రంలో ఏవిధంగా జరుగుతున్నదో చర్చించి ప్రజలను ఎన్‌లైటన్ చేయడమే కాకుండా, ప్రభుత్వాలు పార్టీలు గమనించుకోవాలని, ప్రజలు తెలుసుకోవాలన్న ఉద్దేశ్యంతో ఈ విషయం చర్చకు రావాలని కోరుతున్నాను. మీరు తీసుకునే నిర్ణయాన్ని మీరు తీసుకోండి, ఆ నిర్ణయాన్ని కూడా త్వరగా తీసుకోవాలని కోరుతున్నాను. అందుకని సబ్‌జుడీస్ కాదు, వేరే విధం కాదు. ఇది చాలా అప్రజాస్వామికం, అనైతికం.

ఈ ప్రభుత్వానికి సహకరించడానికి, ప్రజా సమస్యలపై మీరుతీసుకునే నిర్ణయాలపై మా వంతు పాత్రను నిర్వహించడానికి మేము సహకరిస్తామని చెబుతున్నా ఇలాంటి చెడు వాతావరణం కలిగించడం మంచిది కాదు. ప్రభుత్వానికి మేము సహకరిస్తున్న గమనించాలి, మీ పార్టీ సభ్యులతో మాట్లాడి పార్టీ ఫిరాయింపులు జరగకుండా చూడాలి. రేపటి రోజు ఏ ప్రభుత్వం వచ్చినా ఇలాంటి సాంప్రదాయమే కొనసాగుతుంది, ఇతర పార్టీల నుండి సభ్యులను తీసుకునే పరిస్థితి ఏర్పడుతుంది. ఇది ఎవ్వరికి కూడా మంచిది కాదు. ఒక నూతన సాంప్రదాయాన్ని తెలియజేయాలి. ఒక సభ్యుడి మా పార్టీ నుండి వెళ్లినంత మాత్రాన మా ప్రభుత్వం కూలిపోదు, మా పార్టీకి ఎటువంటి నష్టం కూడా లేదు, అలా సభ్యుడు వస్తే మీ ప్రభుత్వం ఏమి పడిపోదు, ఇంకా నలుగురు సభ్యులు వెళ్లినా మాకు ఏమీ ఇబ్బంది కాదు. కానీ ఈ సంపాదాయం మంచిది కాదని తెలియజేయడానికి ఈ అంశం గురించి చర్చించాలని కోరాము.

శ్రీ టి. హరీశ్ రావు: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. పేజీ సంఖ్య.27, చాప్టర్ నెం.10 Rule 65(vii) which says, "The Motion shall not deal with any matter which is under adjudication by a Court of Law having jurisdiction in any part of India."

అదేవిధంగా చాప్టర్ నెం.10 : Rule 66 which reads "No Motion which seeks to raise discussion on a matter pending before any Statutory Tribunal or Statutory Authority performing any judicial or quasi judicial functions or any Commission or Court of Enquiry or a Competent Authority appointed to enquire into or investigate any matter shall ordinarily be permitted to be moved."

(ఈ సమయంలో కాంగ్రెస్ పార్టీ సభ్యులంతా నల్లబ్యాడ్జీలు ధరించి, నినాదాలు చేస్తూ, ప్లకార్డులను ప్రదర్శిస్తు పోడియంకు దగ్గరకు వచ్చారు.)

అధ్యక్షా, ప్రభుత్వం ఇంత స్పష్టంగా ఉన్నప్పటికి కూడా ఇలా చేయడం మంచిది కాదు. జానారెడ్డి గారు ఇన్ని విషయాలు చెప్పారు కానీ, అనాడు ఇంధిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఈ రాష్ట్రంలో పూర్తి మెజారిటి ఉన్న ఎన్‌టిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించిన విషయంపై కాంగ్రెస్‌కు సోయిలేదా? పి.వి. నర్సింహరావు గారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఆనాటి మైనారిటి ప్రభుత్వంను గట్టెక్కించడానికి ఐదుగురు ఎమ్‌పిలను వారి ప్రభుత్వంలోకి తీసుకోవడం నిజం కాదా? మన్మోహన్‌సింగ్ గారు ప్రధానిగా ఉన్నప్పుడు ఆ ప్రభుత్వం రాత్రికిరాత్రి తెలుగుదేశం పార్టీకి చెందిన ఎమ్‌పిలను వారి ప్రభుత్వంలోకి తీసుకోవడం నిజం కాదా? రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పడు మా పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలను మీ పార్టీలోకి తీసుకోవడం నిజం కాదా? అప్పుడు జానారెడ్డిగారు మంత్రిగా పనిచేస్తున్నారు, కానీ మీరు ఎందుకు దీనిని ఆపలేకపోయారు. మీ ప్రభుత్వానికి అప్పుడు పూర్తి స్థాయి మెజారీటి ఉన్నప్పటికి తెలంగాణా ఉద్యమాన్ని దెబ్బ తీయాలని, తెలంగాణాను సాధించుకునే అకాంక్షను నెరవేర కుండా చూడాలనుకోవడం నిజం కాదా?

MR. SPEAKER: The House is adjourned for ten minutes.

(The House then adjourned at 10.10 AM)

**11.00 ఉ.**

( విరామానంతరం సభ ఉ.11.12 నిమిషాలకు ప్రారంభమైంది.)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

(The Hon'ble Members belonging to Congress Party were standing in their seats.)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు

*316.-Q.- Sarvasri Divakar Rao Nadipelli, Gampa Govardhan and Chilumula Madan Reddy:- will the Minister for Irrigation, Marketing Mines & Gelogy and L.A.be pleased to state:

(a) whether it is a fact that Rythu Bandhu Scheme is being implemented for the benefit of famers.

(b) the measures being takin to promote the said scheme; and

(c) the numbers of farmers benefited by the said scheme, district-wise?

316.-A.- Minister for Agriculture & Do.Operation (Sri Pocharam Srinivasa Reddy):- (a) Yes Sir,

(b) Government have issued orders vide G.O.Ms.No. 5, Agriculture & Cooperation, (Mktg. II) Department, Dt. 09-07-2014 for enhancement of pledge loan from Rs. 1.00 lakh to 2.00 lakhs or 75% of the value of the pledged stock

(c) The Number of farmers benefited by this scheme (District wise) for last8 years from 2006-07 to 2013-14.

| | | | |
|---|---|---|---|
| 1. | Warangal | - | 344 |
| 2. | Khammam | - | 2,522 |
| 3. | Nalgonda | - | 4,481 |
| 4. | Adilabad | - | 41 |
| 5. | Karimnagar | - | 81 |
| 6. | Mahaboobnagar | - | 74 |
| 7. | Nizamabad | - | 2,791 |
| 8. | Ranga Reddy | - | 49 |
| 9. | Medak | - | 4 |
| 10. | Hyderabad | - | 29 |
| | Total | - | 10,416 |

*309.-Q.- Sri Tammannagari Ram Madan Reddy:- will the Minister for Irrigation, Marketing Mines & Gelogy and L.A.be pleased to state:

(a) whether there is any proposal to start shubojana programme for the convenience of Ryots in AMCs in the State;

(b) the modalities for the implementation of the said scheme;

(c) the details of Agricultural Markets selected for implementation of tyhe scheme?

309-A.- Minister for Agriculture & Do.Operation (Sri Pocharam Srinivasa Reddy):- (a) The meals scheme can be introduced on subsidized rates in any Agricultural Market Committee.

(b) The AMC, Bowenpally has an ***MOU*** with the Hare Krishna movement charitable foundation (HKMCF) to supply food to the beneficiaries at Bowenpally Market yard where in turn the AMC shall reimburse the cost in terms of Agreement. The HKMCF shall prepare and transport food to the location in ready to eat condition and the Market committee will deploy its staff to collect the subsidized amount from the beneficiaries. The AMC shall provide electricity, drinking water, shed for food disgtribution, garbage management, cleanliness, security etc. The HKMCF shall take responsibility or hygienic food.

The AMC, siddipet has also started this programme on 13-10-2014 and the AMC, Nizamabad also would start this programme very shortly and the name also changed as 'Saddimoota" instead of "subhojana".

(c) As and whn progposals are received from AMCs provision will be granted in the interest of users of market yard.

*124.-Q.- Sri K. Prabhakar Reddy:- will the Minister for Irrigation be pleased to state:

(a) whether it is a fact that the civil works in respect of the project which is intended to supply water for irrigation purpose from Musi Rivder through Peelaipally Canal to the eight villages in Choutuppal Mandal of Nalgonda District are incomplete; and

(b) if so, the time by which the said pending civil works will be commenced and completed?

124.-A.- Minister for Irrigation (Sri T. Harish Rao):- (a) Yes Sir,

(b) The works commenced in October 2014 and is expected to be completed by June, 2015.

*172 .-Q.- Sarvasri Gangula Kamalakar and Rasamai Balakishan:- will the Chief Minister be pleased to state:

(a) whether the Government is contemplating to develop a garden similar to Brindavan in Mysore near Lower Manair Dam in Karimnagar; and

(b) if so, the details thereof and the time by which the swaid plan could be implemented?

172.-A.- Deputy Chief Minister : (Medical & Health) Sri T. Rajaiah (on Be half of Chief Minister:- (a) Yes Sir,

(b) Based on the request of the State Government, Ministry of Tourism, Government of Inida have prioritized a project in 2014-2015 to develop Karimnagar and surrounding places as tourism destination. Under Phase - I of the project, a detailed project report with a total outlay lof Rs. 502.36 lakhs was submitted to Government of India for sanction, including the development of Lower Manair Dam area. The work will be started after the release of funds by Government of India.

*135.-Q.-Dr. G. Chinna Reddy:- will the Deputy Chief Minister (Revenue) be pleased to state:

(a) whether it is a fact that there are proposals to reorganize Mandals in Telangana State for administratgive convenience; and

(b) if so, the details of those proposals together with the duidelines to be followed?

135.-A.- Minister for Revenue, Relief, Rehabilitation, ULC, Staqmps & Registration, (Sri MD. Mahamood Ali) :- (a) No Sir,

(b) Does not arise.

42 .-Q.- Sri Maganti Gopinath:- will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that has orders were issued in G.O.Ms.No. 101 relaxing the age limit for availing the Welfare Schemes by the weaker sections;

(b) if so, the whether there is any proposal to relax the same from 40 to 50 years; and;

(c) if so, the details thereof?

42.-A.- Minister for Finance (Etala Rajender) (on Behalf of Chief Minister) : (a) No, Sir,

(b) No, Sir.

(c) Does not arise.

*445 .-Q.- Sarvasri Charlakola Laxma Reddy, Alla Venkagteswar Reddy, Anjaiah Yelganamoni, Guvvala Balaraju and Marri Janardhan Reddy:- will the Minister for Home be pleased to state:

(a) whether it is a fact that the Government has decided to enhance ex-gratia to the families of police personnel who lost their lives on duty;

(b) whether it is a fact that the Government has decided to make the post of s.I. of police as gazetted;

(c) whether it is also a fact that the Government has decided to award Telajngana Medals to the police personnel; and

(d) fi so, the details there?

445.-A.- Minister for Home, Prisons, Fireservices, sainik Welfare, LA Bourd Employment: (a) Under Consideration.

(b) Under consideration.

(c) Under consideration.

(d) Does not arise.

*65 .-Q.- Sri Shakil, Dr. K. Laxman, Sarvasri Chintala Rama Chandra Reddy and Suman Rajaiah:- will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that thousands of acres of wakf land worth crores of rupees in Telangana State have been encroached for the last several years; and

(b) whether it is a fact that the Government has decided to to constitute a Special Tribunal with judical powers to protect and to sazfeguard all such wakf properties situated in Telanagana?

65.-A.- Chief Minister (Revenue) (Sri Md. Mahamood Ali (on behaf of Chief Minister)

(a) Yes Sir,

(b) Yes Sir.

*434.-Q.- Sarvasri Thati Venkateswarlu and Payam Venkatesarlu:- will the Chief Minister be pleased to state:

(1) whether there is any proposal with the Government to provide 12%reservation to STs in the State;

(2) if so, the steps taken in this regard; and

(3) the time by which the said reservation shall be implemented?

434.-A.-Minister for Finance (Sri E. Rajander) (omn brhalf of Chief Minister) (1) Yes Sir,

(2) As a step in this direction, the Government has constituted the Telangana State Tribes Advisory Council vide G.O.Ms.No. 8, Tribal Welfare (EDN. 1) Department, dated 18-08-2014 and also in the process of Constitution of Telangana State Commission for Scheduled Tribes to aid and advise the Government in the implementation of all Major Schemes of the Tribal population and in other aspects of their advancement.

(3) The issue is under active consideration of the Government, the proposed enhancement of reservation and in other aspects of their advancement.

MR. SPEAKER: Please resume your seats. The Question Hour is over. The remaining questions are deemed to have been answered. Please resume your seats.

## సభా కార్యక్రమము

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, మేము ఏ అంశం మీద అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చామో, దానిని మీరు ఒకసారి పరిశీలించండి. మంత్రిగారు పదే పదే సభను తప్పుదోవ పట్టిస్తున్నారని ..............

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఈ రోజున తీసుకోలేదు. నిన్నటి విషయం మాట్లాడుతున్నారు.

శ్రీ కె. జానారెడ్డి: ఈ రోజు కూడా అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము.

మిస్టర్ స్పీకర్: ఈ రోజు మనకు కొన్ని వాయిదా తీర్మానాలు వచ్చాయి. జానారెడ్డిగారు ఇతర సభ్యులు ...............

(అంతరాయం)

శ్రీ టి. హరీష్‌రావు: ఆ అంశం మీద అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం సబ్‌జుడిస్ అవుతుంది. అది గౌరవ సభాపతి వద్ద ఉన్న అంశము. ఆ అంశం మీరు దయచేసి ................

శ్రీ టి. జీవన్ రెడ్డి (జగిత్యాల): సభను తప్పు దోవ పట్టిస్తున్నారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న ఒక ముఖ్యమంత్రిగారి మీద అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది. That is not pending before the Hon'ble Speaker. మీరు దానిని వేరుగా పరిశీలించండి.

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా.........

(అంతరాయం)

శ్రీ టి. జీవన్ రెడ్డి: లీడర్ ఆఫ్ ది అపోజిషన్ ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను మీరు అలోచేయవలసి ఉంది. మరల సభను తప్పుదోవ పట్టిస్తుంటే ఏమి చేస్తాము?

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి

మిస్టర్ స్పీకర్ : ఈనాటి వాయిదా తీర్మానాలు :

1. వాయిదా ప్రతిపాదన ఇచ్చిన వారు శ్రీ కె. జానారెడ్డి గారు మరియు ఇతర సభ్యులు ప్రజాస్వామ్య స్ఫూర్తితో రాజకీయాలకు అతీతంగా తెలంగాణా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవలసిన అవసరం గురించి ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

2. వాయిదా ప్రతిపాదన ఇచ్చిన వారు డా.కె. లక్ష్మణ్ గారు ఆసరా పథకములో అర్హులైన పేదలకు సామాజిక భద్రతా పించన్లు తిరస్కరించిన అంశం పై చర్చించుట గురించి ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

3. వాయిదా ప్రతిపాదన ఇచ్చిన వారు శ్రీ తాటి వెంకటేశ్వర్లు గారు, శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారు రాష్ట్రంలో పించన్ల పంపిణీపై చర్చించుట గూర్చి ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

4. వాయిదా ప్రతిపాదన ఇచ్చిన వారు శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ గారు నల్గొండ జిల్లా, దేవరకొండ ప్రాంతంలో గిరిజన ఆడ శిశువులను అమ్ముతున్నట్లు వస్తున్న వార్తల గురించి ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

5. వాయిదా ప్రతిపాదన ఇచ్చిన వారు శ్రీ సున్నం రాజయ్య గారు అంగన్‌వాడీవర్కర్లకు, హెల్పర్లకు వేతనాలు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్న అంశంపై చర్చించుట గూర్చి ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

శ్రీ కె. తారకరామా రావు (పంచాయితీరాజ్ శాఖ మంత్రి): అధ్యక్షా, పెద్దలు లక్ష్మణ్ గారు, వెంకటేశ్వర్లు గార్లు వాయిదా తీర్మానాలిచ్చారు. పెన్షన్లకు సంబంధించిన అంశం చాలా ప్రాముఖ్యమైనది. దేశంలో అత్యధికమొత్తంలో పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణా రాష్ట్రం. వారికి నేను చేసే విజ్ఞప్తి ఏమిటంటే, తప్పకుండా ఒక సవివరమైన స్టేట్‌మెంట్‌ను శాసనసభకు సమర్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దానిపై వారు సంతృప్తి చెందకపోతే మీరు ఏ రకంగా అనుమతిస్తే ఆ రకంగా మనం ముందుకు వెళ్దాం.

## 2014-2015 సంవత్సరానికి వార్షిక ఆదా య-వ్యయ పట్టిక (బడ్జెట్)

## గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు

MR. SPEAKER: I request the Ministers to move the demands for grants.

గౌరవ విద్యాశాఖ మంత్రి (శ్రీ జి. జగదీశ్‌రెడ్డి) అభ్యర్థన సెం. XII (12) పాఠశాల విద్య క్రింద రూ. 9335,13,09,000/ లకు మించని సొమ్మును ప్రభుత్వానికి మంజూరు చేయవలెను.

గౌరవ విద్యాశాఖ మంత్రి (శ్రీ జి. జగదీశ్‌రెడ్డి) అభ్యర్థన సెం. XIII (13) ఉన్నత విద్య క్రింద రూ. 1227,26,92,000/ లకు మించని సొమ్మును ప్రభుత్వానికి మంజూరు చేయవలెను.

గౌరవ విద్యాశాఖ మంత్రి (శ్రీ జి. జగదీశ్‌రెడ్డి) - "అభ్యర్థన సెం. XIV(14)- సాంకేతిక విద్య క్రింద రూ. 393,97,000/- లకు మించని సొమ్మును ప్రభుత్వానికి మంజూరు చేయవలెను".

DEPUTY CHIEF MINISTER (MEDICAL AND HEALTH): (SRI T. RAJAIAH): (ON BEHALF OF CHIEF MINISTER) Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 166,49,97,000/- under Demand No. XV (15) – Sports and Youth Services."

DEPUTY CHIEF MINISTER (MEDICAL AND HEALTH): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 4062,92,01,000/- under Demand No. XVI (16) – Medical and Health."H

## సభా కార్యక్రమము

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, మేము ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్‌లో చాలా స్పష్టంగా ఉంది. ఒకవైపు రాజకీయాలకు అతీతంగా తెలంగాణా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందని పేర్కొంటూ ఇంకొకవైపు పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని ఉల్లంఘించే విధంగా స్వయంగా ముఖ్యమంత్రి గారే ప్రయత్నిస్తున్నారు. ఈ అంశం పైన, If he has voluntarily given of his membership of such political party - X Schedule లో డిస్‌క్వాలిఫికేషన్ యాక్ట్ ప్రకారం వారు నిర్వహించవలసిన తీరును గురించి ఇందులో రాసి ఉంది. దీనిని ప్రొటెక్ట్ చేయవలసిన అవసరం ఉంది. మనం రాజ్యాంగ బద్ధంగా ప్రమాణస్వీకారం చేస్తున్నాం. ఎంపిక అయినటువంటి ప్రభుత్వాలు, ముఖ్యమంత్రులు, మంత్రులు దీనికి కట్టుబడి ఉండాలి. That I will bear faith and allegiance to the Constitution of India by the law established. That I uphold the sovereignty and integrity of India and that I shall faithfully and consciously discharge my duties as Minister for Union or Minister or Chief Minister. ఈ విధంగా ప్రమాణం చేస్తాము. రాజ్యాంగాన్ని ఉల్లంఘించి ముఖ్యమంత్రి గారు స్వయంగా దీనిని ప్రోత్సహించడం తగదని నేను మనవిచేస్తున్నాను. మీరు క్వశ్చన్ అవర్ తరువాత అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇవ్వాలని బిఏసిలో కోరారు. దానికి కాంగ్రెస్ పార్టీ ముందు అంగీకరించింది. ఈ సభ సజావుగా జరగడానికి, క్వశ్చన్ అవర్ తరువాతే అడ్జర్న్‌మెంట్ మోషన్స్ తీసుకోడానికి మేము ఒప్పుకున్నాం. ఆ విధంగా గత నాలుగు రోజుల నుండి మా పార్టీ వైపు నుండి అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌ని ఇవ్వొద్దని అనుకొని, నా ఆదేశం ప్రకారం ఇవ్వలేదు. ఇది అత్యంత ప్రజా ప్రాముఖ్యత కలిగిన అంశం. అటువంటి పరిస్థితులలో ఈ అడ్జర్న్‌మెంట్ మోషన్స్ తీసుకోవలసిన అవసరాన్ని గురించి మేము నోటీసులు ఇచ్చినటువంటి సంగతిని మీకు గుర్తు చేస్తున్నాను. ఈ విధంగా ప్రోత్సహిస్తూ మొత్తం చట్టాన్ని, రాజ్యాంగాన్ని ధిక్కరిస్తున్నారు. ముఖ్యమంత్రి గారు ఈ విధంగా ప్రోత్సహిస్తున్నందుకు తీవ్రంగా ఖండిస్తున్నాం. వెంటనే తగిన విధంగా ఈ సభ స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, జానారెడ్డి గారు చాలా విషయాలు సవివరంగా తెలియజేశారు. రికార్డ్‌ను రెక్టిఫై చేయదలచుకున్నాను. ఆ విషయం జోలికి నేను వెళ్లదలచుకోలేదు. ఎందుకంటే, ఈరోజు పద్దుల పై చర్చ జరగవలసిన అవసరం ఉంది. ఇప్పటికే రెండు రోజులు సభా సమయం వృథా అయ్యింది. చర్చ జరగాలని ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉంది. మా ప్రతి పక్షనాయకులు జానా రెడ్డి గారు అంత కంటే సీరియస్‌గా ఉన్నారు. సభ జరగాలని, ప్రజలకు సంబంధించిన విషయాలపై చర్చించాలని ప్రతిపక్షం కూడా చాలా సీరియస్‌గా ఉందని నేను భావిస్తున్నాను. ప్రతిపక్షం మీద బాధ్యత ఎక్కువగా ఉంటుంది. పదే పదే హౌస్ అడ్జర్న్ అవుతున్నా మేము కన్విన్స్ చేస్తున్నాము. We want to run the House. We want to discuss.

ఎస్.సి, ఎస్.టి, బిసి వెల్ఫేర్‌కు సంబంధించిన డిమాండ్స్ పై కాంగ్రెస్ పార్టీకి చెందిన సంపత్‌కుమార్ గారు చర్చను ప్రారంభించారు. వారు చర్చను కొనసాగించవలసిన అవసరం ఉంది. సంపత్‌కుమార్ గారు ప్రిపేర్ అయినట్లు మనకి కనిపిస్తుంది. వారు ఉత్సాహంగా కనబడుతున్నారు. వారు సహకరించి సభను జరిగే విధంగా ప్రయత్నించాలని కోరుతున్నాను. వారు చెప్పిన దానికి నేను పది సమాధానాలు చెప్పగలను. వాటి జోలికి వెళ్లి మళ్లీ సభ జరగకూడదని నేను అనుకోవడం లేదు. నేను బయట సమాధానం చెబుతాను. I want to rectify the record. మీ కోరిక మేరకు అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌ని క్వశ్చన్ అవర్ తరువాత చేపట్టడానికి మేము అంగీకరించామని పెద్దలు జానారెడ్డి గారు చెప్పారు. వాస్తవానికి, కాంగ్రెస్ పార్టీ ఉపనాయకులు చిన్నారెడ్డి గారి కోరిక మేరకు ప్రభుత్వం, అందరం ఆ విధంగా అంగీకరించాము. ఆ ప్రతిపాదన కాంగ్రెస్ పార్టీ నుండి వచ్చింది. పెద్దలు చిన్నారెడ్డి గారి దగ్గర నుండి వచ్చింది. క్వశ్చన్ అవర్ చాలా ప్రాముఖ్యమైనది, ప్రజా సమస్యలు చర్చకు రాకుండా పోతున్నాయి, పార్లమెంట్ కూడా ఈ విషయంలో సీరియస్‌గా వ్యవహరిస్తుంది, ఇక్కడ కూడా ఆ విధంగా జరగాలని కాంగ్రెస్ పార్టీ నుండి వచ్చిన ప్రతిపాదనను ప్రభుత్వం, అన్ని పక్షాలు అంగీకరించాయని తెలియజేస్తున్నాను. సభ జరిగేందుకు వారు సహకరించాలని కోరుతున్నాను.

## కోత తీర్మానముల ప్రతిపాదన

DEMAND NO. XII - SCHOOL EDUCATION

Sri N. Bhaskar Rao: Sir, I Beg to move:

To reduce the allotment of Rs. 9335,13,09,000/- for School Education Rs. 100/-

రాష్ట్రంలో అనేక పాఠశాలలో బోధనాసిబ్బంది ప్రమాణాలకు అనుగుణంగా లేనందుకు నిరసనగా.

Sri T. Ram Mohan Reddy: Sir, I Beg to move:

To reduce the allotment of Rs. 9335,13,09,000/- for School Education Rs. 100/-

రాష్ట్రంలో అనేక ప్రాథమిక పాఠశాలలకు సొంత బవనాలకు సమకూర్చనందులకు నిరసనగా.

Sri M. Gopnath: Sir, I Beg to move:

To reduce the allotment of Rs. 9335,13,09,000/- for School Education Rs. 100/-

రాష్ట్రంలో గురుకుల పాఠశాలను నెలకొల్పుతామని ఎన్నికల ప్రణాళికలో తెలిపినప్పటికీ వాటికి సరయైననిధులు బడ్జెట్ లో కేటాయించనందుకులకు నిరసనగా.

Sri A. Revanth Reddy: Sir, I Beg to move:

To reduce the allotment of Rs. 9335,13,09,000/- for School Education Rs. 100/-

రాష్ట్రంలో కేజీ నుండి పిజి వరకు ఉచిత విద్యా కొరకు వార్షిక బడ్జెట్‌లో నామమాత్రం నిధులే కేటాయించారు సరిపడా నిధులు కేటాయించనందుకులకు నిరసనగా.

Sri R. Ravindra Kumar: Sir, I Beg to move:

To reduce the allotment of Rs. 9335,13,09,000/- for School Education Rs. 100/-

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల నందు పిల్లలు సరిగా లేనందున, పిల్లలను స్కూల్‌కు తీసుకురావడం కొరకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9335,13,09,000/- for School Education Rs. 100/-

నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో అనుమతిలేని ప్రైవేటు స్కూల్స్‌పై ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9335,13,09,000/- for School Education Rs. 100/-

రాష్ట్రంలో వున్న వివిధ ప్రభుత్వ పాఠశాలల యొక్క భవనాలను ప్రభుత్వం ఆధునీకరణా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9335,13,09,000/- for School Education Rs. 100/-

కేజీ నుండి పిజి వరకు ఉచిత విద్యనందించగలరని చేసిన వాగ్దానానికనుగునంగా చర్యలు చేపట్టనందులక నిరసనగా.

Sri Sunnam Rajaiah: Sir, i Beg to move:

To reduce the allotment of Rs. 9335,13,09,000/- for School Education Rs. 100/-

రాష్ట్రంలో డి. ఎస్సీ వేయకపోవడం వల్ల నిరుద్యోగ యువకులు తీవ్ర ఆందోళనతో వున్నారు. వెంటనే డి.ఎస్సీ వేసి, ఖాళీ పోస్టులన్నిటిని భర్తీ చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9335,13,09,000/- for School Education Rs. 100/-

రాష్ట్రంలో 50 శాతం మహిళలు నిరక్షరాస్యులుగా వున్నారు. పాఠశాలల్లో మరుగుదొడ్లు, నీటి సౌకర్యం వంటి కనీసా సౌకర్యాలు లేకపోవడం వల్ల మహిళలకున్న సామాజిక పరిస్థితులల్ల చదువులు మానేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడానికి నరసనగా.

To reduce the allotment of Rs. 9335,13,09,000/- for School Education Rs. 100/-

ప్రభుత్వ పాఠశాలల్లో భవనాలు, ప్రహరీ గోడలు, టాయిలెట్స్, బల్లలు మరియు మంచినీటి సౌకర్యం కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9335,13,09,000/- for School Education Rs. 100/-

ప్రభుత్వ పాఠశాలల్లో వసతులపై దృష్టి పెట్టకుండా సంఖ్యలేదనే కారణంతో పాఠశాలలు మూసివేసే ప్రయత్నం చేస్తునందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9335,13,09,000- for School Education Rs. 100/-

ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ శిక్షణ సక్రమంగా యివ్వకుండా మూలన పడేసినందుకు, ఇన్‌స్ట్రక్టర్లకు వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించకుండా యిబ్బందులు పెడుతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9335,13,09,000- for School Education Rs. 100/-

ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం 9 గంటలనుండి సాయంత్రం 4.30 గంటల వరకు సమయం పొడిగించినందున విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నాణ్యత పెంచాలని, మధ్యలో అల్పాహారం యివ్వాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9335,13,09,000- for School Education Rs. 100/-

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకానికి నిధులు సక్రమంగా యివ్వనందుకు, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ పెంచాలని కోరుతున్నా పెంచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9335,13,09,000- for School Education Rs. 100/-

మోడల్ స్కూల్స్‌లో ఉపాధ్యాయ ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9335,13,09,000- for School Education Rs. 100/-

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా హక్కు చట్టం అమలు పర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9335,13,09,000/- for School Education Rs. 100/-

ప్రభుత్వ పాఠశాలల్లో స్వీపర్, అటెండర్, నైట్ వాచ్ మెన్లుగా పనిచేస్తున్న వారికి కనీస వేతనాలు యివ్వకుం డా, వారి పోస్టులు పర్మనెంట్ చేయకుండా, అన్ని పాఠశాలల్లో బోదనేతర సిబ్బందిని బర్తీ చేయకుండా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9335,13,09,000/- for School Education Rs. 100/-

ప్రభుత్వ పాఠశాలల్లో 13000 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకుండా విద్యార్థుల చదురువలకు నష్టం కలిగాస్తున్నందుకు నిరసనగా.

DEMAND NO. XIII - HIGHER EDUCATION

Dr. Chinna Reddy: Sir, I Beg to move:

To reduce the allotment of Rs. 1227,26,92,000/- for Higher Education Rs. 100/-

Regarding failure of the Government on the Management of Corporate and Private Collegtes in which the students are committing suicides due to hearassment.

Sri challa Vamshi Chand Reddy: Sir, I Beg to move:

To reduce the allotment of Rs. 1227,26,92,000/- for Higher Education Rs. 100/-

Regarding failure of the Government on the Management of Corporate and Private Collegtes who are charging abnormal fee.

Sri A. Revanth Reddy: Sir, I Beg to move:

To reduce the allotment of Rs. 1227,26,92,000/- for Higher Education Rs. 100/-

రాష్ట్రంలో విద్యార్థుల ఫీజు రియంబర్సుమెంట్ ఫాస్ట్ పథకం కింద సరిపడ నిధులు బడ్జెట్ నందుకు కేటాయించనందుకు నిరసనగా.

DEMAND NO. XIV - TECHNICAL EDUCATION

Sri S.A. Sampath Kumar: Sir, I Beg to move

To reduce the allotment of Rs. 393,97,79,000/- for Technical Education Rs. 100/-

Regarding failure of the Government in filling up of the Engineering seats under convener quogta through EAMECGT Exam.

Dr. K. Laxman: Sir, I Beg to move:

To reduce the allotment of Rs. 393,97,79,000/- for Technical Education Rs. 100/-

రాష్ట్రంలో సకాలంలో ఇంజనీరింగ్ అడ్మిషన్లు భర్తిచేయనందుకు నిరసనగా.

Sri R. Ravindra Kumar: Sir, I Beg to move:

To reduce the allotment of Rs. 393,97,79,000/- for Technical Education Rs. 100/-

సాంకేతిక విద్యా అభ్యసించిన నిరుద్యోగ యువతి యువకులకు ప్రభుత్వం ఎటువంటి ఉపాధి అవకాశాలను కల్పించనందుకు నిరసనగా.

DEMAND NO. XV - SPORTS AND YOUTH SERVICES

Sri N. Bhaskar Rao: Sir, I Beg to move:

To reduce the allotment of Rs. 166,49,97,000/- for Sports and Youth Services Rs. 100/-

రాష్ట్రంలో ప్రతి అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో స్టేడియాలను నిర్మిందనదుకు నిరసనగా.

Sri R. Ravindra Kumar: Sir, I Beg to move:

To reduce the allotment of Rs. 166,49,97,000/- for Sports and Youth Services Rs. 100/-

గ్రామీణ ప్రాంతాలలోని నిరుద్యోగు యువతకు, క్రీడాకారులుగా శిక్షణ కేంద్రాలను ఏర్పటు చేయకపోవడం, క్రీడలను ప్రోత్సహించే విధంగా యువతకు ఎటువంటి శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah: Sir, I Beg to move:

To reduce the allotment of Rs. 166,49,97,000/- for Sports and Youth Services Rs. 100/-

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మండల కేంద్రాల్లో స్టేడియం ఏర్పాటు చేసి, ఆటల సంస్కృతిని పెంచేందుకు క్రింది స్థాయి పిల్లలను ఆటల్లో ప్రోత్సహించే చర్యలు చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 166,49,97,000/- for Sports and Youth Services Rs. 100/-

ప్రభుత్వ పాఠశాలల్లో ఆట వస్తువులు ఏర్పాటు చేయకుండా, పి. ఇ.టి.లను నియమించకుండా విద్యార్థుల్లో ఆటల పై ఉన్న ఆసక్తిని నిర్వీర్యం చేస్తున్నందుకు నిరసనగా.

DEMAND NO. XVI - MEDICAL AND HEALTH

Sri Mallu Bhatti Vikramarka: Sir, I Beg to move:

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

నిబంధనలకు విరుద్ధంగా పలు ఫర్మాసుటికల్ కంపెనీలు క్లినికల్ పేరుతో అమాయకులపై ఔషధ ప్రయోగాలను నిర్వహిస్తున్న పట్టిక ప్రభుత్వం చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri T. Ram Mohan Reddy: Sir, I Beg to move:

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

Regarding the failure of the Government for not controlling the Dengue and other viral fevers.

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

Regarding the failure of the Government for not providing the medicines to all the PHC's in the State

Sri Puvvada Ajay Kumar: Sir, I Beg to move:

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

Regarding not implementing the 108 properly in the State.

Sri Puvvada Ajay Kumar: Sir, I Beg to move:

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

Regarding implementing the 108 properly in the State.

Sri K. Venkat Reddy: Sir, I Beg to move:

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

Regarding non availablility of Doctors in the PHC's in the State.

Sri T. Ram Mohan Reddy: Sir, I Beg to move:

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

Regarding not solving the problems of the Journor Doctors in the State.

Sri M. Gopinath: Sir, I Beg to move:

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

Regarding non availablility of Doctors in the PHC's in the State.

రాష్ట్రంలోని కొన్నా మండల కేంద్రాలలో పి.హెచ్.సి. లేక ప్రజల తీవ్ర ఇబ్బంది కొరతి కారణంగా రోగులు ఇబ్బంది పడుచున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

Sri S. Rajender Reddy: Sir, I Beg to move:

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక సదుపాయాలు, పరికరాలు, సబ్బంది కొరత కారణంగా రోగులు ఇబ్బంది పడుచున్నా ప్రబుత్వం ఏ మాత్రం పట్టించుకోనందుకు నిరసనగా.

Sri S. Rajender : Sir, I Beg to move:

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

గిరిజన ప్రాంతాలలో గిరిజనులు వైరల్ జ్వరాలతో బాధపడుతున్నా సరియైన వైద్యం అందుబాటు లేని కారణంగా మరణించినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోనందుకు నిరసనగా.

Sri T. Prakash Goud: Sir, I Beg to move:

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రభుత్వ ఆసుపత్రులలో కనీస సౌకర్యాలు, పరికరాలు లేని కారణంగా తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్న ప్రజనికాని పట్టించుకోనందులుకు నిరసనగా.

Dr .K. Laxman: Sir, I Beg to move:

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

హైదరాబాద్ నగరం Urban Health Centres లో కరెంటు కట్ చేసినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

కేసముద్రం మండలం వరంగల్ జిల్లాలోని మూలవత్ తండాలో ఆరోగ్య కేంద్రం ఏర్పాటు నిరసనగా.

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

వరంగల్ జిల్లా ములుగు మండలం – ఏటూరునాగారంలోని ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ను నియమించదనందుకు నిరసనగా.

Sri S. Ravindra Kumar: Sir, I Beg to move:

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

మన రాష్ట్రంలో తెల్లరేషన్ కార్డు కలిగిన రోగులకు ఆరోగ్య శ్రీ విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

ప్రవేటు ఆసుపత్రుల ఆగడాలను నివారించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇస్తున్న హెల్త్ కార్డుల మాదిరిగా రాష్ట్రంలో వున్న తెల్ల రేషన్ కార్డు దారులకు కూడా వర్తించేలా చర్యలు తీసుకొనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

ప్రభుత్వ వైద్య శాలలో నిపుణులైన వైద్యుల కొరత నివారణలో విఫలమైన ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

రాష్ట్ర వ్యాపితంగా ఆరోగ్యశ్రీ పదకాన్ని పకడ్బందిగా అమలు పరచనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

వైద్య విద్యార్థుల (జుడాలు) సమస్యలను పరిష్కరించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

గిరిజన ప్రాంతాలు (తండాలలో) వైద్య సదుపాయాలు మందులు ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

నల్లగొండ జిల్లాలోని నార్కెట్‌పల్లి నందు ప్రభుత్వ సూపర్ స్పెశాలిటి హాస్పిటల్‌ను ఏర్పాటుకు సరైన అనుమతులు ఇవ్వనందుకు ప నిరసనగా.

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

రాష్ట్రంలోని ఎయిడ్స్ బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం సరైన చర్యలను తీసుకోనందుకులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

రాష్ట్రవ్యాపితంగా వున్న ప్రభుత్వ వైద్యశాలలకు అవసరమైన సిబ్బందిని, వైద్యులతోపాటు మౌలికసదుపాయాల కల్పనలో విఫలమైన ప్రభుత్వ వైకరికి నిరసనగా.

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

నల్లగొండ జిల్లాలో వున్న జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిని సూపర్ స్పెషాలిటి ఆసుపత్రిగా మార్చనందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah: Sir, I Beg to move:

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

గిరిజన ప్రాంతాల్లో వైద్య సదుపాయాలు పేరుగుపర్చుటలో ప్రభుత్వం వైఫల్యం చెందుతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

వైద్య రంగానికి 10 శాతము నిధులు కేటాయించాలని, 104, 2వ ఎ. ఎన్. ఎమ్. లు, వైద్య విధాన పరిషత్, మెడికల్ కళాశాల, జనరల్ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులకు నెలల తరబడి వేతనాలు యివ్వకుండ పనిచేయించుకుంటునందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

104, 108 కాంట్రక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు చెల్లింపు, క్రమబద్దీకరణ సమస్యలు పరిష్కరించాలని కోరుతునాన పట్టించకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయలు, కీస వసతులు లేకపోవడం వ్ల రోగులు యిబ్బందులు పడుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

104, 108 సర్వీసుల సేవలు మెరుగు పరచుట, సర్కార్ దవాఖానాల బాగుకు ప్రభుత్వం సమగ్ర విధానం రూపొందించి, వైద్యాన్ని మెరుగుపర్చాలని, సామాన్యునికి వైద్యం అందుబాటులోకి తేవాలని కోరుతునాన సైత్వర చర్యలు తీసుకొనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

ఏజెన్సీ ప్రాంతంలో వైద్య సౌకర్యాలు మెరుగుపర్చుట, మొబైల్ కేంద్రాలు, మెడికల్‌క్యాంపులు రేగులర్‌గా నిర్వహించాలని కోరినా సరిగ్గా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

ఏజెన్సీల్లో విషజ్వరాలు, అంటువ్యాధులు ప్రబలి గిరిజనులు మృత్యువాతపడుతున్నా తక్షణ ఆరోగ్య సౌకర్యాలు కల్పించానందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

రాష్ట్రంలో పి.హెచ్.సి., సివిల్, జిల్లా స్థాయి ప్రభుత్వ ఆస్పత్రుల్లో కనీస వసతులు, సబ్బందిని ఏర్పాటు చేయకుండా రోగులకు యిబ్బందులు కలిగిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

ప్రభుత్వ ఆస్పత్రులను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ ఆస్పత్రుల వైపు ప్రజలు వెళ్లేందుకు ఉద్దేశాపుర్వకంగానే ప్రభుత్వ వ్యవహరిస్తునందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

వైద్య రంగంలో ఖాళి పోస్టులను శాశ్వత ప్రతిపాధికన భర్తీ చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

రాష్ట్రంలో క్షేత్రస్థాయి పి.హెచ్.సి. మరియు సివిల్ ఆస్పత్రుల్లో పాము కాటు మందును అందుబాటులో పెట్టాలని పలుమార్లు కోరుతున్నా పట్టించుకోకుండా బాధితుల మరణానికి కారనమైతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

రాష్ట్రప్రభుత్వం అమలు పరుస్తున్న ఆరోగ్య శ్రీ పతకన్ని సక్షమంగా అమలు పరచకుండా రోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

ఆరోగ్య శ్రీ పథకాన్ని అన్ని జబ్బులకు వర్తింపచేసేల చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

గౌరవ ముఖ్యమంత్రి గారికి కార్యాలయంలో పాత పెండింగ్ సి.ఎం.ఆర్.ఎఫ్. దరఖాస్తులను వెంటనే క్లియర్ చేసి, రోగులు ఖర్చు పెట్టకున్న డబ్బులు బిల్లులు ప్రకారం ఇప్పంచాలని కోరుతున్నా పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తునందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

రాష్ట్రం ఉమ్మడిగా ఉన్నప్పుడు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి జారీ చేసిన చెక్కులు ముఖ్యమంత్రి కార్యలయంలో గత ఆరు మాసాలుగా పెండింగ్‌లో వున్నందున పరిశీలించి, నిధులు మంజూరు చేయలనీ కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

రాష్ట్రంలో విషజ్వరాలు, డెంగ్యు మరణాల పట్ల ప్రభుత్వం పట్టించుకోకుండా, ఎక్స్‌గ్రేషియా యివ్వకుండా డెంగ్యు మరణాలు లేవని బాధ్యతారహితంగా మాట్లాడినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4062,92,01,000/- for Medical and Health Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గ కేంద్రంలో వున్నా ప్రభుత్వ ఏరియ ఆస్పత్రి స్థాయిని 200 పడకల ఆస్పత్రిగా, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా గుర్తించాలని అన్ని సౌకర్యాలు కల్పించి, గిరిజనులకు వైద్యం అందుబాటులోకి తేవాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

MR. SPEALER: Cut - Motions moved.

MR. SPEAKER: Demands moved. Cut-Motions from Sl. No. 198 to 269 are deemed to have been moved.

## సభా కార్యక్రమము (కొనసాగింపు)

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, ఆ ప్రతిపాదన మా నుండి వచ్చింది కాదు. బిఏసి సమావేశంలో వచ్చిన ప్రతిపాదనను కాంగ్రెస్ పార్టీ ముందు సమర్థించిందన్న విషయాన్ని గమనించండి. ప్రతిపాదన ఎవరు చేసినా సరే. సభ సజావుగా జరగడానికి మేము ప్రయత్నించిన తీరును గమనించడం లేదు. మీరు ఇటువంటి రాజ్యాంగ ఉల్లంఘన, రాజ్యాంగ విరుద్ధమైన అంశాలను ప్రోత్సహిస్తూ సభ సజావుగా జరగాలి అంటే ఎలా? ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరిగ్గా లేకపోతే మేము ఏం చర్చించాలి? ఈ ప్రభుత్వానికి అర్హత లేదు. ప్రభుత్వానికి అర్హత లేనప్పుడు ఆ అంశాలపై చర్చించే అవసరం ఏమిటి?

శ్రీ ఈటల రాజేందర్ (ఆర్థిక శాఖ మంత్రి) : అధ్యక్షా, ప్రభుత్వానికి అర్హత ఉందా లేదా అని నిర్ణయించవలసింది ప్రజలు. ఇంతకు ముందే మా లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ గారు చెప్పారు. మాట్లాడాలనుకుంటే ఆ విషయాలపై మీరు మాట్లాడవచ్చు, నేను మాట్లాడవచ్చు. ఆ గాయాలను తవ్వుకోవలసిన అవసరం లేదు. జీవన్‌రెడ్డి గారు ఆ రోజు మంత్రిగా ఉన్నారు, జానారెడ్డి గారు ఉన్నారు. సాక్ష్యం ఉంది. కాబట్టి అవన్నీ వద్దు. ప్రజా సమస్యలపై చర్చించడానికి, ప్రభుత్వానికి సహకరించడానికి సిద్ధంగా ఉన్నామని మీరు చెప్పారు. బియ్యం విషయమై, రేషన్ కార్డుల విషయమై దయచేసి చర్చ పెట్టుకుందాం. రాజకీయాలుంటే మాట్లాడుకుందాం. చర్చకు సహకరించమని పదే పదే కోరినప్పటికీ అదే అంశాన్ని పదే పదే లేవనెత్తడంలో అర్థం ఏమిటి? అవసరమైతే స్పీకర్ గారిని మీరు కలవండి దానిపై స్పీకర్ గారు నిర్ణయం తీసుకుంటారు. ప్రభుత్వం దీనిపైన నిర్ణయం తీసుకోదు కదా. మీ సభ్యులు వేరే పార్టీలో చేరుతున్న విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోదు. నిర్ణయం తీసుకునేది స్పీకర్ గారు కాబట్టి వారిని కలవండి. పదే పదే సభను డిస్టర్బ్ చేయవద్దని మనవి చేస్తున్నాను. నా పది సంవత్సరాల అనుభవంలో ఎప్పుడైనా రెండు రోజులు సభా సమయాన్ని పెంచారా? మా లాంటి వాళ్లం లేచి సమస్యను ప్రస్తావించినప్పుడు ముఖ్యమంత్రి గారు కాని, మంత్రులు కాని స్పందించిన పాపాన పోలేదు. మేము బ్రాడ్‌గా ఉన్నాము. ప్రజల క్షేమం కోసం, తెలంగాణా అభివృద్ధి కోసం ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది కాబట్టి సభను జరుపుకోవాలని, అవసరమైతే 22 తరువాత కూడా సభను ఎక్స్‌టెండ్ చేసుకోవాలనే భావనలో ఉన్నాం. మీరు ఎందుకు సభను అడ్డుకుంటున్నారు? మీకు ప్రజలపై ప్రేమ లేదు. పదే పదే అడ్డుకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రభుత్వం ప్రజా సమస్యలపై చర్చించాలని, ప్రజా సమస్యలను పరిష్కరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటుంది దానికి సహకరించమని కోరుతున్నాను.

**11.30 ఉ.** మిస్టర్ స్పీకర్: ఇవ్వాళ గౌరవ కాంగ్రెస్ పార్టీ సభ్యులు నన్ను కలిశారు. నాకు వచ్చిన నోటీసుల విషయంలో సభ ఆనవాయితీని, చట్టాన్ని పరిగణలోనికి తీసుకొని తగు చర్యలు తీసుకుంటామని చెప్పాను.

Now, discussion on Demnds for Grants. Yes, Sampath Kumar garu!

(కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు పోడియం దగ్గరికి వచ్చి "we want justice "అనే నినాదాలు చేయసాగారు)

మిస్టర్ స్పీకర్: సంపత్ కుమార్ గారూ డిమాండ్స్ ఫర్ గ్రాంట్స్ మీద మీరు మాట్లాడండి. I request the Hon'ble Members to resume their seats. దయచేసి సభ సజావుగా నడుపుకోవడానికి సహకరించండి.

(నినాదాల కొనసాగింపు)

MR.SPEAKER: Please resume your seats.

(నినాదాల కొనసాగింపు)

(At this juncture, the Hon'ble Speaker repeatedly requested the Hon'ble Members to resume their seats)

The House is adjourned for 10 minutes.

(The House then adjourned at 11.32 A.M., for 10 minutes )

**12.00 మ.**

(సభ తిరిగి మ. 12-02 ని. లకు ప్రారంభమైంది. అధ్యక్ష స్థానంలో గౌరవ స్పీకర్‌గారు వున్నారు. )

MR. SPEAKER:- Discussion on general Budget. … సంపత్‌కుమార్ గారు మాట్లాడండి?

(కాంగ్రెసు శాసనసభ్యులు పోడియంలోకి వచ్చారు. మొదట రాజ్యాంగ విషయం తేలాలి)

(అంతరాయం)

శ్రీ టి. హరీష్‌రావు: దయచేసి, కాంగ్రెసు సభ్యులకు పదేపదే విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రజల సమస్యల మీద చర్చ జరగాలి . చాలా అత్యంత ముఖ్యమైన విషయాలున్నాయి. SC, ST. లకు సంబంధించన విషయాలు చర్చింకోవాలి. కాంగ్రెసు సభ్యులు చర్చించడానికి ముందుకు రాకపోవడం చాలా దురదృష్టకరమైన

విషయం. వారి ఎజెండా చూస్తుంటె, సభను అడ్డుకోవడంగా వుంది. ప్రజా సమస్యల మీద చర్చించడానికి మనం సభకి వచ్చాము. చర్చ సాగకుండా అడ్డుకోవడం మంచిది కాదు. చాలా బాధాకరం . దయచేసి, మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. జీవన్‌రెడ్డిగారు, డికె అరుణగారు, దయచేసి, సభ జరగడానికి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. సభ జరగడానికి మేము ఎంతో సంయమనంతో వున్నాము. ఇప్పటికే దాదాపు 12 గంటలు అవుతున్నది. సభ్యులు అంతా బాధపడుతున్నారు. జీరో అవర్ పోయింది. ఈరోజు అయినా పద్దుల మీ చర్చ జరగాలని మీద్వారా కాంగ్రెసు సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను . మీకు అవకాశం ఇస్తున్నారు. గౌరవ సంపత్‌కుమార్‌గార్ని మాట్లాడాలని స్పీకరుగారు 5 సార్లు కోరారు. ఛైర్‌ను గౌరవించాలి. మైకు ఇచ్చి మాట్లాడమంటె పోడియంలోకివచ్చి అడ్డుకోవడం ఏమిటి? ప్రజలు చూస్తున్నారు . మాట్లాడమంటె మాట్లాడరు. మేము అడ్డుకుంటాం, పోడియంలోకి పోతాం, మాకు ఇష్టం లేదు అంటారు. తెలంగాణా ప్రజలు గమనిస్తున్నారు.. సభను అడ్డుకోవడానికి చూస్తున్నారు. సభలో చర్చ చేయడానికి వచ్చాము. ఇది మంచిది కాదు. మళ్లి మళ్లీ రెక్వెస్టు చేస్తున్నాను. జానారెడ్డిగారు, అందరు సభ జరగడానికి సకరించాలి.

మిస్టర్ స్పీకర్: దయచేసి, కూర్చోండి........

శ్రీ టి. హరిష్‌రావు: గౌరవ సభ్యులు, ఎం ఎల్ ఏలను పశువులతో పోల్చుతున్నారు. బర్రెలతో, గొర్రెలతో పోల్చడం చాల బాధాకరం . మీకు మీరే పశువులుగా మారారా? ఇది ఏమిటి అధ్యక్షా? సస్పెన్షన్‌ను ప్రతిపాదించడం తప్పులేదు. సభను అడ్డకోవడం కోసమే వారి ఎజెండా ప్రకారమే, high light కావడం కోసం ఈ సభను అడ్డుకుంటున్నట్లు కనిపిస్తున్నది. ఇది చాలా బాధాకరం . తెలంగాణా ప్రజలు గమనిస్తున్నారు. మైకు ఇచ్చినా, మాట్లాడకుండా, పోడియంలోకి వచ్చి సభను అడ్డుకోవడం మంచిది కాదు.

## ప్రభుత్వ తీర్మానము

### కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల సస్పెన్షన్ గురించి

Speaker Sir, I beg to move:

"That under Sub-rule (2) of Rule 340 of Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly, the following Members named by the Hon'ble Speaker be suspended from the service of House for one day."

Sri Puvvada Ajay Kumar
Smt. D.K. Aruna
Sri N. Bhaskar Rao
Sri Mallu Bhatti Vikramarka
Dr. J. Geetha
Sri T. Jeevan Reddy
Sri P. Kista Reddy
Smt N. Padmavathi Reddy
Sri T. Ram Mohan Reddy
Sri C. Ram Mohan Reddy
Sri S.A. Sampath Kumar
Sri N. Uttam Kumar Reddy
Sri Ram Reddy Venkata Reddy
Sri Komatreddy Venkata Reddy

MR. SPEAKER : Motion moved. The question is:

"That under Sub-rule (2) of Rule 340 of Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly, the Members named be suspended from the service of House for one day.

Sri Puvvada Ajay Kumar
Smt. D.K. Aruna
Sri N. Bhaskar Rao
Sri Mallu Bhatti Vikramarka
Dr. J. Geetha
Sri T. Jeevan Reddy
Sri P. Kista Reddy
Smt N. Padmavathi Reddy
Sri T. Ram Mohan Reddy
Sri C. Ram Mohan Reddy
Sri S.A. Sampath Kumar
Sri N. Uttam Kumar Reddy
Sri Ram Reddy Venkata Reddy
Sri Komatreddy Venkata Reddy

(PAUSE)

The motion was carried and the Members named are suspended from the service of the House for one day.

Mr. SPEAKER: I request the Members to please leave the House. I request the Members to please leave the House.

(The suspended Members were then evicted from the House by the Marshals )

Now discussion on Demands…………

## సభా కార్యక్రమము (కొనసాగింపు)

శ్రీ పి. కిష్టారెడ్డి: నేను కూడా తమరికి నోటీసు ఇచ్చాను. అధ్యక్షా, శాసనసభ సమావేశాలు జరుగుతున్నప్పుడు, మనం ఏ విధానమును ప్రకటించకూడదు. ముఖ్యమంత్రిగారు శాసనసభ సమావేశాలు జరుగుతున్నప్పుడు ప్రకటించారు. ఇది సభా సాంప్రదాయాలకు వ్యతిరేకం .

MR.SPEAKER: Yes, it is under our consideration

శ్రీ పి. కిష్టారెడ్డి: నేను నోటీసు ఇచ్చాను. వెంటనే చర్య తీసుకోవాలి.

MR.SPEAKER: Discussion on Demands.

డా.కె. లక్ష్మణ్: అధ్యక్షా, నేను ఒక వాయిదా తీర్మానం ఇచ్చాను. ముఖ్యంగా పేదవర్గాల్లోని వృద్ధులు, వితంతువులకు, వికలాంగుల పెన్షన్లకు సంబంధించిన 80శాతము అప్లికేషన్‌లను తిరస్కరించారు. ఈ రోజు ఉదయం ఈ విషయాన్ని ప్రస్తావిస్తే అది చాలా ప్రాముఖ్యత కల విషయం, ప్రజలు ఆందోళన చెందుతున్న కారణంగా ఆ విషయంపై స్టేట్‌మెంట్ ఇస్తానని మంత్రిగారు చెప్పారు. ఇప్పుడు స్టేట్‌మెంట్ ఇస్తే దానిపై చర్చిద్దాం. ఇది చాలా ముఖ్యమైన అంశం.

శ్రీ కె. తారక రామారావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు లక్ష్మణ్ గారు ప్రవేశ పెట్టిన వాయిదా తీర్మానానికి స్పందిస్తు ప్రభుత్వ పక్షాన పూర్తిస్థాయి వివరాలతో, సవివరమైన నివేదకను సమర్పిస్తామని చెప్పాం. కుదిరితే ఈ రోజు సభ ముగిసే సమయానికి కానీ లేకపోతే రేపు ఆ వివరాలను సభముందు ఉంచుతాం. తరువాత మీరు అనుమతిస్తే చర్చకైన, షార్ట్‌డిస్కషన్‌కైన మేము సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాను. ఇదే విషయమై నిన్న 3గంటల పాటు వీడియో కాన్ఫరెన్స్‌లో నేను, గౌరవ ఉపముఖ్యమంత్రిగారు, గౌరవ ఆర్థికమంత్రి గారు ముఖ్యకార్యదర్శి గారితో మాట్లాడం జరిగింది. అయినప్పటికి జరుగుతున్న దుష్ప్రచారం వలన, కొన్ని ఇబ్బందులు జరుగుతున్నాయి. దీని వలన మేము ఆవేదన చెందుతున్నాము.

గౌరవ ముఖ్యమంత్రిగారు పేదల పక్షపాతి, పేదల దీవెనలతో వచ్చిన ప్రభుత్వం, పేదలకు అండగా నిలుచే ప్రభుత్వం మాది, అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ అందజేయటానికి మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దేశంలో అత్యధిక పెన్షన్‌లను చెల్లించే రాష్ట్రం తెలంగాణా రాష్ట్రం. అర్హత ప్రాతిపదికలను, జి.ఓ. వివరాలను సవివరంగా సభకు అందజేస్తామని మీకు మనవి చేస్తున్నాను. తరువాత మీ అనుమతి మేరకు చర్చించడానికి మేం సిద్ధంగా ఉన్నాము.

డా.కె. లక్ష్మణ్ (మైక్ లేకుండా): మహబూబ్‌నగర్‌లో ఒకే కుటుంబంలోని ఇద్దరు వృద్ధుల పెన్షన్ల తిరస్కరించిన కారణంగా చనిపోయారు, వారి కొడుకు కూడా వికలాంగుడు. మంత్రిగారు అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ఇస్తామని చెప్పారు, ఆ భరోస సభనుండి ఇప్పించండి. ప్రజలు ఆందోళన చెందుతున్నారు. హైదరాబాద్‌లో దాదాపు 80శాతం పింఛన్ అప్లికేషన్‌లను తిరస్కరించారు. ఇది చాలా ముఖ్యమైన అంశం ..

శ్రీ టి. హరీశ్‌రావు: అధ్యక్షా, గౌరవ లక్ష్మణ్ గారు మంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు. కుండ బద్దలు కొట్టినట్టు చెప్పారు. తెలంగాణాలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇస్తాము, ఏ ఒక్క అనర్హుడికి కూడా ఇవ్వము. అర్హులను ఎట్టి పరిస్థితులలో మిస్‌కాకుండా చూస్తాము. ఏ ప్రాతిపదికల మీద, ఏ గైడ్ లైన్స్ ఆధారంగా ఎంపిక చేయాలనుకుంటున్నామో ఆ వివరాలను సవివరంగా మీముందు, సభముందు ఉంచుతాం. అధికారులను కూడా ఆదేశించాం. వారు నివేదికలను తయారు చేసి ఇవ్వగానే గౌరవస్పీకర్ గారి అనుమతితో సభ ముందు ఉంచుతాము.

భారతదేశంలోని 29 రాష్ట్రాలలో అత్యధికంగా పెన్షన్ డబ్బులు చెల్లించబోతున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని ఇప్పుడే గౌరవ మంత్రిగారు చెప్పారు. గౌరవ స్పీకర్ గారు అనుమతి ఎప్పుడు ఇస్తే అప్పుడు ఆ వివరాలను సభలో ప్రవేశపెడుతాము. మీరు చెప్పినట్లుగా ఈ సభ నుండి కూడా తెలియజేసే విషయం ఏమంటే అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పింఛన్ అందజేస్తాము. మనం వద్దుల గురించి చర్చించడానికి సహకరించాలని గౌరవసభ్యులు లక్ష్మణ్ గారిని కోరుతున్నాను.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ (దేవరకొండ): అధ్యక్షా, ఈ రోజు బడ్జెట్‌లో ప్రవేశ పెట్టిన గృహ నిర్మాణం, అదేవిధంగా ఎస్‌సి వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్, మైనార్టీలకు, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ సంబంధించిన డిమాండ్స్ మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదములు.

## తెలంగాణా రాష్ట్రంలో క్రీడాకారులను ప్రోత్సహించడం గురించి

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): Hon'ble Speaker Sir, we always raise some issues but today I am not raising any issues. I just want to bring to the kind notice of the Government and I think it will be a very good gesture if we appreciate the achievements of our sportsmen. Day before yesterday, our shuttle Badminton player Mr. K.Srikanth and M/s Saina Nehwal have won the China Open 2014. They both are from the State of Telangana and in particular from Hyderabad. In the recently held competitions also, M/s Sania Mirza has brought glories to the country and also to the State of Telangana and Hyderabad. In the previous Common Wealth games also many of our sportsmen have won medals for India and have brought glories to the State of Telangana. Sir, through you I request the State Government to give an opportunity to all the political parties to congratulate all the players. If the Hon'ble Speaker agrees, the Government can move a motion of thanks or appreciate them in which ever form they feel appropriate. Thank you.

శ్రీ కె. తారక రామారావు: అధ్యక్షా, జూన్ 2న తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత, ఈ రాష్ట్ర ప్రభుత్వం పగ్గాలు చేపట్టిన తరువాత మన గౌరవ ముఖ్యమంత్రిగారు రాష్ట్రానికి వన్నె తెచ్చిన క్రీడాకారులకు గత ప్రభుత్వాలు హామి ఇచ్చి కూడా విస్మరించిన విషయాన్ని గుర్తించి, వారి ఆవేదనను గమనించి కేవలం ఒక్కరినే కాదు, ఈ రోజు గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసి గారు చెప్పినట్లు సైనా నెహ్వాల్, పారేపల్లి కశ్యప్, గుత్తా జ్వాల, గగన్ నారంగ్ మొదలైన వారు వారి వారి క్రీడా రంగాలలో గొప్ప ప్రతిభను చూపిన క్రీడాకారులను అభినందించడమే కాకుండా, గత ప్రభుత్వాలు వారికి క్రీడా ప్రోత్సహకాలు కింద నగదు పారితోషకాలు ఇస్తామని కూడా విస్మరించారు, కాని దానిని కూడా నిలబెట్టుకున్న చరిత్ర ఈ ప్రభుతానిది.

గౌరవ ముఖ్యమంత్రిగారు రాష్ట్రానికి వన్నె తెచ్చిన క్రీడాకారులందరిని ఆగస్ట్ 15న సన్మానించి కొత్త సాంప్రదాయాన్ని నెలకొల్పారు. గతంలో క్రీడాకారులను మాత్రమే సత్కరించి వారికి నైపుణ్యాలను పొందేలా చేసిన కోచ్‌లను విస్మరించడం జరిగింది. కానీ మొట్టమొదటిసారిగా మన రాష్ట్రానికి వన్నెతెచ్చిన క్రీడాకారులకు నైపుణ్యాలు అందించిన ప్రముఖ కోచ్‌లైన పుల్లెల గోపిచంద్ గారిని, అదేవిధంగా ద్రోణాచార్య అవార్డు గ్రహీత మహమ్మద్ ఆరీఫ్ గారికి కూడా క్రీడాకారులకి ఇచ్చినటువంటి సమానమైన పారితోషకాన్ని ఇచ్చి కొత్త సాంప్రదాయన్ని ఏర్పాటు చేసిన చరిత్ర మనది. ఏ రాష్ట్రాలలో లేని విధంగా మన రాష్ట్రానికి వన్నె తెచ్చిన ఒక క్రీడాకారిణిని స్టేట్ బ్రాండ్ అంభాసిడర్‌గా నియమించిన చరిత్ర మనది. గౌరవ సభ్యులు ఓవైసి గారు చెప్పినట్లుగా నిన్న గాక మొన్న జరిగిన చైనా ఓపెన్స్‌లో మన రాష్ట్రానికి చెందిన ఇద్దరు క్రీడాకారులు సింగల్స్ టైటిల్స్ సాధించడం జరిగింది.

సైనా నెహ్వాల్, కాదంబి శ్రీకాంత్‌లు ప్రపంచం మొత్తం కూడా తెలంగాణా రాష్ట్రం, హైదరాబాదు పేరు మారుమ్రోగే విధంగా చేశారు. వీరిని మా ప్రభుత్వం తరుపున అభినందిస్తున్నాను. అదేవిధంగా ఈ విషయాన్ని కూడా మన గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి అప్రప్రియేట్‌గా ప్రభుత్వ పక్షాన కూడా స్పందిస్తాం. ఈ రాష్ట్రం క్రీడల విషయంలో చేస్తున్నటువంటి ప్రోత్సాహం, క్రీడాకారులను గౌరవించడం, సన్మానించడం మరే ఇతర రాష్ట్రాలు కూడా చేయడం లేదని మీకు తెలియజేస్తున్నాను. మీరు అవకాశం ఇచ్చినట్లయితే శాసనసభలో ఒక తీర్మానాన్ని మూవ్ చేసి వారిని అభినందిస్తాము.

DR. K. Laxman : Irrespective of caste, creed, religion who ever brought laurels to our country బిజేపి కూడా వారిని ఆదరించాలని కోరుకుంటుంది. రాష్ట్ర ప్రభుత్వం వారిని తప్పకుండా గౌరవించాలి. సత్కారాలు, క్యాష్‌అవార్డ్‌లు మాత్రమే కాకుండా ఇంకా క్రీడా రంగంలో తెలంగాణాకు సంబంధించి అనేక సాంప్రదాయ క్రీడలు ఉన్నాయి. గ్రామాల్లో ఆడుకునే అనేక క్రీడలను వెలుగులోకి తీసుకవచ్చే ప్రయత్నం చేయాలి. కబడ్డీ మొదలైన ఆటనలను తెలంగాణ రాష్ట్రం వెలుగులోకి తేవాలి. నేనొక క్రీడాకురుడిగా ప్రభుత్వానికి అప్పీల్ చేసే విషయం ఏమంటే, I happened to be the President of the Coball Association, Andhra Pradesh Olympic, Vice President. ఒలింపిక్స్‌లో కొన్ని క్రీడలను గుర్తించారు, మరికొన్ని క్రీడలను గుర్తించలేదు. అందువలన ఎందరో టాలెంట్ ఉన్న క్రీడాకారులు విద్యా, ఉద్యోగ విషయాలలో నష్టపోతున్నారు. ఇలాంటి వారందరిని గుర్తించి గౌరవించాలి. మన రాష్ట్రానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన క్రీడాకురులందరిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను మరియు వారిని ఇంకా గౌరవించాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్: అధ్యక్షా, తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత క్రీడాకారలను ప్రోత్సహించాలని MIM గౌరవసభ్యులు లేవనెత్తిన విషయం చాలా మంచిది. అదేవిధంగా మన గౌరవ ముఖ్యమంత్రి గారు క్రీడలను, క్రీడాకారులను ఏవిధంగా ప్రోత్సహిస్తున్నారో, వారికి ఏ విధంగా సహకరిస్తున్నారో మనం

వార్తాపత్రికలలో చూస్తున్నాం. నేను కూడా సిపిఐ పార్టీ తరుపున క్రీడాకారులకు సరైన ప్రోత్సాహం ఇవ్వాలని కోరుతున్నాను. అదేవిధంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చే క్రీడాకారుల అన్ని రకాల సౌకర్యాలు, ప్రోత్సహకాలు కల్పించాలని కోరుతున్నాను. ఈ విషయాన్ని సిపిఐ పార్టీ తరుపున నేను ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను.

శ్రీ ఎన్.వి.ఎస్ఎస్ ప్రభాకర్ (ఉప్పల్): ఈ కొన్ని ముఖ్యమైన క్రీడలలో మన తెలంగాణా రాష్ట్రానికి సంబంధించిన వారు పథకాలు తీసుకొనివచ్చారు, వారిని అభినందించవలసిన అవసరం కూడా ఉన్నది. కానీ ఎలాంటి ప్రోత్సాహం లేకున్నప్పటికి, ఎటువంటి శిక్షణా అవకాశం లేకపోయినప్పటికి వరంగల్ జిల్లాకు, నల్లగొండ జిల్లాకు సంబంధించిన కొద్ది మంది మార్షల్ ఆర్ట్స్ కుంఫు, కారాటే లలో అంతర్జాతీయస్థాయిలో పథకాలను గెలుపొందడం జరిగింది. ఇది నాకు ఆశ్చర్యం కలిగించింది. అటువంటి వాళ్లను కూడా గుర్తించి ఇతర క్రీడలకు ఏవిధంగా ప్రోత్సహకాలు ఇస్తున్నామో అదే విధంగా వారికి కూడా ఇవ్వవలసిన అవసరం ఉన్నది. రెండు లేదా మూడు సార్లు వారి కార్యక్రమాలను హైదరాబాదులో ప్రారంభించడానికి వెళ్లడం జరిగింది. మీ నియోజకవర్గంలో కూడా అలాంటి క్రీడాకారులున్నారు. వారి జాబితాను రేపు సభ సమయంలో మీ దృష్టికి తీసుకువస్తాను. ఇలాంటి వారికి కూడా ప్రోత్సాహం ఇవ్వాలని కోరుతున్నాను. గ్రామీణ ప్రాంతాలలోని యువత మార్షల్ఆర్ట్స్‌లలో బాగా రాణించారు.

ఆయా రంగాల్లో విశేష కృషి చేసి తెలంగాణాకు మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించే వారందరికి ప్రభుత్వం చేయుత ఇవ్వాలని బిజెపి తరుపున నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తెలంగాణా రాష్ట్రా బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నటువంటి సానియామీర్జాను ప్రభుత్వ పరంగా చేసే కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాల, ప్రజాహితమైన కార్యక్రమాల్లో పాలు పంచుకునేలా చేస్తే మేలుగా ఉంటుదని ఆశిస్తున్నాను. మన సాంప్రదాయక బ్రతుకమ్మ పండుగ లో కూడా వారిని పాల్గొనేలా చేస్తే మంచి ఆకర్షణాగా ఉండేది. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకుని పోయే విధంగా బ్రాండ్ అంబాసిడర్‌లు, అగ్రా క్రీడాకారులు ప్రభుత్వ బాణిని వినిపించాలని కోరుతున్నాను.

**12.30 మ.**

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): اسپیکر صاحب! میں آپ کا شکریہ ادا کرتا ہوں اور حکومت کا بھی شکریہ ادا کرتا ہوں کہ حکومت کی جانب سے کے ٹی راما راؤ صاحب منسٹر نے پوری تفصیلات سامنے رکھیں اور سارے کھلاڑیوں کے بارے میں تفصیلات بھی انہوں نے اس ایوان کے سامنے پیش کیا، اور ان سارے کھلاڑیوں کو encourage کرنے کے لئے کیا کیا اقدامات کئے گئے ہیں، اس بارے میں بھی تفصیلات رکھیں۔ میں یہ بھی ضرور کہوں گا کہ آج ہمارا ملک ہندوستان Sports کے میدان میں بہت تیزی کے ساتھ آگے بڑھ رہا ہے، اور جب ہمارا ملک آگے بڑھ رہا ہے تو یہ بھی ایک حقیقت ہے کہ ریاست تلنگانہ Sports کے میدان میں بہت نامور کھلاڑیوں کو پیدا کر رہی ہے جیسا کہ سابق میں بھی اس نے کیا تھا۔ یہ بھی ایک حقیقت ہے کہ حالیہ عرصہ میں Sports کو فروغ دینے اور اس کو encourage کرنے کے لئے ریاستی حکومت نے نہ صرف Commonwealth Games میں جیتنے والے سارے کھلاڑیوں کو تہنیت پیش کی اور ان کو رقمی امداد بھی دی۔ پھر جی ایچ ایم سی کی جانب سے بھی میرے حیدرآباد میں بھی Sports کے فروغ کے لئے ان کھلاڑیوں کو مبارکبادی بھی دی، اور جو بھی ممکن ہے، وہ کام کر رہے ہیں۔ سارے Sportsmen کا نام لیا گیا، صرف دو تین لوگ چھوٹ گئے ہیں جو میں چاہتا ہوں کہ منسٹر صاحب ان ناموں کو بھی اس میں شامل کر لیں تو ان کو encouragement ہوگا جیسا Cricket میں امبٹی رائیڈو جو حالیہ عرصہ میں ہندوستان کے لئے One Day Internationals میں بہت اچھے scores کئے ہیں، اگر ان کا نام بھی اس میں شامل کیا جائے گا تو بہت اچھا ہوگا، اور Chess میں بھی چکرورتی ریڈی جو پہلے تلنگانہ یا حیدرآباد کے کھلاڑی ہیں جنہوں نے Chess میں بہت اچھا مقام حاصل کیا ہے تو میں میری پارٹی کی طرف سے جو اس بات کو اس ایوان میں اٹھایا گیا، حکومت نے قبول کیا، اور سارے اراکین اور ساری سیاسی پارٹیوں نے اس کی تائید کی، اس کے لئے میں ان کا بھی شکریہ ادا کرتا ہوں، اور اس کے ساتھ ہی ساتھ میری پارٹی کی جانب سے سارے کھلاڑیاں جنہوں نے Sports کے میدان میں غیر معمولی کامیابی حاصل کی ہے، ہماری پارٹی کی جانب سے بھی میں ان کو دل کی گہرائیوں سے مبارکباد دیتا ہوں اور دعا کرتا ہوں کہ اللہ ان کو آگے بھی اسی طریقہ سے کامیابی عطا کرے اور ہمارے ملک کا اور ہماری ریاست تلنگانہ کا نام اور زیادہ روشن کرے، اور شہر حیدرآباد کا بھی نام اور مشہور کرے۔ میں ان سب کھلاڑیوں کو میری پارٹی کی جانب سے مبارکباد دیتا ہوں۔ شکریہ۔

శ్రీ జి. బాలరాజు (అచ్చంపేట): అధ్యక్షా, ప్రతి ఒక్క సభ్యులు సభలో మాట్లాడే సందర్భంలో విమర్శలు కురిపిస్తున్నారు. కాని క్రీడల గురించి మాట్లాడేటప్పుడు మాత్రం అందరూ ఏకతాటి మీద మాట్లాడడం చాలా సంతోషంగా ఉంది. ఎన్‌విఎస్ఎస్. ప్రభాకర్‌గారు చెప్పిన విధంగా నేను మార్షల్ ఆర్ట్స్‌లో నైపుణ్యం ఉన్నవాడిని. కరాటేలో చాలా సంవత్సరాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే ప్రయత్నం చేశాను. రికగ్నిషన్ లేని కారణంగా నేను రాణించలేకపోయాను. కరాటేలో బోడోకాన్, చోటోకాన్, కుంగ్‌ఫూ

అనే రకాలున్నాయి. థాయ్‌క్వాండోకు మాత్రమే రికగ్నిషన్ ఉంది. క్రీడలకు గుర్తింపులేని కారణంగా అనుకున్న స్థాయిలో పేరు రావడం లేదు. వారందరికీ గుర్తింపు వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. మా పార్టీ తరపున అక్బరుద్దీన్‌గారికి, బిజెపి నాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఒక స్పోర్ట్స్‌మాన్‌గా సైనా నెహ్వాల్, అంబటి రాయుడు, శ్రీకాంత్‌లు రాష్ట్ర ప్రతిష్టను, దేశ ప్రతిష్టను పెంచారు. వారిని మా పార్టీ తరపున అభినందిస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట): మన తెలంగాణరాష్ట్రానికి చెందిన క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం ఉదార స్వభావంతో ప్రోత్సహకాలను ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది. క్రీడలకు సంబంధించిన మౌలిక వసతుల కల్పన జరగాలి. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు అనేక సార్లు క్రీడాకారులు ఎవరైనా నేషనల్, ఇంటర్నేషనల్ లెవెల్‌లో ఆడాలంటే, వారిని స్పాన్సర్ చేయడం కోసం కార్పోరేట్ ఆఫీసు చుట్టూ, రాజకీయ నాయకుల చుట్టూ తిరగవలసిన దౌర్భాగ్య పరిస్థితి ఆనాడు ఉంది. మనం మంచి క్రీడాకారులను ప్రోత్సహించడమే కాక మౌలిక వసతుల కల్పన కూడా కల్పించాలి. నేషనల్ లెవెల్‌లో ఆడిన క్రీడాకారులు ఈరోజు రు.5000 లేక రు.6000లకు కోచ్‌లుగా పని చేస్తున్నారు. కోచ్‌లుగా పని చేస్తున్న వారికి సరైన జీతాలు, మెయింటెనెన్సు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. దీనికి సంబంధించి చర్చ పెట్టి, క్రీడాకారుల విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. కోచ్‌లకు సంబంధించి, అసోసియేషన్‌లలో ఉన్న ఇబ్బందులను దూరం చేసే విధంగా శాసనసభలో చర్చ పెట్టాలని కోరుతున్నాను. తెలంగాణా నుండి నేషనల్, ఇంటర్నేషనల్ లెవెల్‌లో ఆడే క్రీడాకారులకు మరింత ప్రోత్సాహకాలు అందించి వారికి ఉన్న ఇబ్బందులను దూరం చేయాలి. ఆ విధమైన ఇబ్బందులను తొలగించాలని కోరుతూ శాసనసభలో దీనిపై చర్చ పెట్టాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను.

డా.టి. రాజయ్య (వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి): అధ్యక్షా, తెలంగాణ ఏర్పడ్డ తరువాత క్రీడా రంగాన్ని జాతీయ స్థాయిలో, తెలంగాణా ప్రాంత క్రీడాకారులకు గుర్తింపు తీసుకురావడంలో భాగంగా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. కాంప్రెహెన్సివ్ పాలసీని తీసుకువచ్చి క్రింది స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు అనేక రకాలుగా ప్రోత్సహించాలనే ఉద్దేశ్యముతో తెలంగాణా రాష్ట్ర స్పోర్ట్స్‌కు సంబంధించి బడ్జెట్‌లో రూ.166.49 కోట్లు, దానిలో రూ.90 కోట్లు స్టేడియమ్స్ నిర్మించడానికి కేటాయించడం జరిగింది. తెలంగాణా ప్రాంతంలో గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్టేడియమ్స్ నత్తనడకన నడుస్తున్నాయి. మొత్తం 61 కొత్త స్టేడియమ్స్ ఉన్నాయి. 46 స్టేడియమ్స్‌లో కొన్ని పనులు జరుగుతున్నాయి. అవి నత్తనడకన నడుస్తున్నాయి. వాటిని త్వరగా పూర్తి చేయాలని చెప్పడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం కూడా మినీ స్టేడియమ్స్‌కు మండల స్థాయిలో ఐదు నుండి ఆరు ఎకరాలు స్థలం ఇస్తే ఇండోర్ స్టేడియమ్ నిర్మాణానికి రు.80 లక్షలు, అవుట్ డోర్ స్టేడియమ్ నిర్మాణానికి రూ.80 లక్షలు కేటాయించి క్రింది స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణలో ఏ ఒక్క రంగాన్ని చులకనగా చూడడం జరగదు. అన్ని రకాల క్రీడాకారులను ప్రోత్సహించడం జరుగుతుంది. రెసిడెన్షియల్ స్కూల్‌లో చదువుతున్న పూర్ణ, ఆనంద్‌లు అతి చిన్న వయస్సులో ఎవరెస్టును అధిరోహించడం జరిగింది. వారికి రూ.25 లక్షలు ప్రోత్సాహకరంగా ఇవ్వడం జరిగింది. అదే విధంగా వారి కోచ్‌లకు కూడా ఇచ్చే కార్యక్రమం ఈ ప్రభుత్వం చేపట్టింది. రాబోయే రోజులలో తెలంగాణా అస్థిత్వాన్ని కాపాడడం కోసం ఇతర రాష్ట్రాలతో పోటీ పడి క్రీడా రంగంలో కూడా ముందు వరుసలో ఉండడానికి తెలంగాణా ప్రభుత్వం తప్పకుండా కృషి చేస్తుంది.

శ్రీ కె. తారక రామారావు: ఉప ముఖ్యమంత్రి చెప్పిన విధంగా ప్రభుత్వం కమిట్‌మెంట్‌తో ఉంది. అన్ని రంగాలలో గ్రామీణ, పట్టణ క్రీడాకారులను ప్రోత్సహించడంలో భాగంగా ఒక తీర్మానాన్ని సభ్యుల దృష్టికి తెస్తున్నాను. తెలంగాణా వ్యాప్తంగా క్రీడా రంగంలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలుపుతూ తీర్మానాన్ని చదువుతున్నాను.

## ప్రభుత్వ తీర్మానము

### వివిధ క్రీడారంగాల్లో ప్రతిభ, నైపుణ్యం కనబరచిన క్రీడాకారులకు

### శాసన సభ్యులు అభినందనలు తెలుపుట గురించి

కొత్తగా ఏర్పడ్డ తెలంగాణా రాష్ట్రానికి వన్నె తెచ్చి, వివిధ క్రీడా రంగాల్లో అద్భుతమైన నైపుణ్యాన్ని చెస్‌లో మొట్టమొదటి ఇంటర్నేషనల్ మాస్టర్‌గా చక్రవర్తి రెడ్డి, బ్యాడ్మింటన్‌లో సైనాతో సింగిల్సులో గెలిచిన సైనా నెహ్వాల్, సింగిల్స్‌లోనే గెలిచిన కాదంబి శ్రీకాంత్, ఈ మధ్య కాలంలో టెన్నిస్‌లో విశేషమైన నైపుణ్యం కనపరచి పలు టోర్నమెంట్సులో విజయ కేతనం ఎగురవేసిన సానియామిర్జా, క్రికెట్‌లో ప్రతిభా పాటవాలను చాటిన అంబటి తిరుపతి రాయుడుని ఈ సభ గౌరవిస్తూ, వారి ప్రతిభను గుర్తిస్తూ వారిని శాసనసభ మనసారా అభినందిస్తుంది.

MR. SPEAKER: Motion moved. The question is:

"కొత్తగా ఏర్పడ్డ తెలంగాణా రాష్ట్రానికి వన్నె తెచ్చి, వివిధ క్రీడా రంగాల్లో అద్భుతమైన నైపుణ్యాన్ని చెస్‌లో మొట్టమొదటి ఇంటర్నేషనల్ మాస్టర్‌గా చక్రవర్తి రెడ్డి, బ్యాడ్‌మింటన్‌లో చైనాతో సింగిల్సులో గెలిచిన సైనా నెహ్వాల్, సింగిల్స్‌లోనే గెలిచిన కాదంబి శ్రీకాంత్, ఈ మధ్య కాలంలో టెన్నిస్‌లో విశేషమైన నైపుణ్యం కనపరచి పలు టోర్నమెంట్సులో విజయ కేతనం ఎగురవేసిన సానియామిర్జా, క్రికెట్‌లో ప్రతిభా పాటవాలను చాటిన అంబటి తిరుపతి రాయుడుని ఈ సభ గౌరవిస్తూ, వారి ప్రతిభను గుర్తిస్తూ వారిని శాసనసభ మనసారా అభినందిస్తుంది. "

(Pause)

(The Motion was adopted and the Resolution was passed.)

శ్రీ కె. తారక రామారావు: గౌరవ పెద్దలు చెప్పిన విధంగా స్పోర్ట్స్ డిమాండ్ కూడా మన ముందుకు రాబోతుంది. గౌరవ సభ్యులలో కూడా చాలా మంది ఔత్సాహిక క్రీడాకారులు ఉన్నారు. వారందరిని అనుమతిస్తే ప్రభుత్వపరంగా సవివరమైన సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము.

## 2014-2015 సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై చర్చ

శ్రీ ఎ. రమేష్(వర్ధన్నపేట): ఈ రోజు గృహ నిర్మాణం, సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, వెనుకబడిన ప్రాంతాల సంక్షేమం అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమం, మహిళా శిశు సంక్షేమం, వికలాంగుల సంక్షేమం మొదలైన వాటికి సంబంధించిన పద్దులపై చర్చ ఉంది. తెలంగాణా ప్రజలు సుధీర్ఘ పోరాటం చేసి, విజయాన్ని పొంది, స్వరాష్ట్రాన్ని సాధించుకున్నాము. తెలంగాణా రాష్ట్ర తొలి అసెంబ్లీలో డిమాండ్సు మీద మాట్లాడుతున్నందుకు ఎంతో గర్వపడుతున్నాను.

(మేడమ్ డిప్యూటీ స్పీకర్ అధ్యక్షస్థానంలో ఉన్నారు.)

తెలంగాణా రాష్ట్రం సాధించడంలో కొన్ని తరాలు చేసిన యుద్ధాన్ని ముగింపు దశకు తెచ్చిన పార్టీ టిఆర్‌ఎస్ పార్టీ. తెలంగాణా రాష్ట్ర సాధన కోసం కృషి చేసిన నాయకులు, మనందరం గర్వించదగ్గ నాయకులు, విజయ తీరాన్ని చేర్చిన నాయకులు శ్రీ కె. చంద్రశేఖర్ రావుగారు. వారి మీద విశ్వాసంతో తెలంగాణా యావత్ ప్రజలు వారికి తెలంగాణా రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యతను అప్పచెప్పడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణా కోసం ప్రాణాలు బలిపెట్టిన వారికి నివాళులు అర్పిస్తున్నాను. ఈ రోజు మనం తెలంగాణా అభివృద్ధి గురించి చర్చిస్తున్నామంటే దీని వెనుక ప్రజా పోరాటం, అమరుల బలిదానం ఉన్న విషయం మరచి పోవద్దు. ఆంధ్ర వలస పీడ నుండి బయటపడ్డా, ఇంకా ఆంధ్ర పార్టీల నీడలో వారి ఏజంట్సు చేసే కుట్రలు మనలను వేదిస్తూనే ఉన్నాయి. ఈ దశలో ఏటికి ఎదురీది ఏ విధమైన కష్టం వచ్చినా, మా ప్రభుత్వం వారి కుట్రలను బేదిస్తూ తెలంగాణా రాష్ట్ర అభివృద్ధి దిశగా నడుస్తుంది.

**12.45 మ.** అధ్యక్షా, ప్రధాన ప్రతిపక్షం, టిడిపి సభ్యులు, సమైక్య రాష్ట్రంలో గృహ నిర్మాణాలు మా పార్టీలే చేశాయి అని చెబుతున్నారు. మా పార్టీల వల్లే ఈ గృహాలు పేదలకు చెందాయని చెప్పుకున్నారు. మనిషికి కూడు, గూడు, గుడ్డ వంటివి మూడు ప్రాథమిక అవసరాలు. సమైక్యాంధ్ర రాష్ట్రంలో గృహ నిర్మాణాలు చేపట్టినప్పుడు, పేదవాడికి ఆ రోజులలో అంటే, 198384 సంవత్సరంలో రూ.60009000 ఇంటి నిర్మాణానికి ఇచ్చేవారు. 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ‡ఇందిరమ్మ ఇళ్లు★ అని ఒక అందమైన పేరు పెట్టి బడుగు బలహీన వర్గాల వారి కోసం గృహ నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అందుకు 5060 గజాల ప్రభుత్వ భూమిని కేటాయించి, ఎస్.సి లకు లక్ష రూపాయలు, బి.సిలకు డెబ్బై వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. అన్ని సౌకర్యాలతో ఇళ్లను నిర్మించాలి. ఆ గూళ్లు ఏ విధంగా ఉన్నాయో మీకు తెలుసు. ఇందిరమ్మ ఇళ్లు అంటే ఒక గదితో కూడుకున్న గృహం. ఆ గదిలో భార్య, పిల్లలు సంసారం చెయ్యాలి. చుట్టాలు వచ్చినా అదే గదిలో ఉండాలి. మనం గ్రామీణ ప్రాంతాల వాళ్లమే. ఆ గ్రామీణ ప్రాంతాలలో కోళ్లు, మేకలు, గొర్రెలను పెంచుకుంటున్నాం. రాత్రి పూట దొంగలు వచ్చి వాటిని ఎత్తుకెళ్తారని వాటిని కూడా అదే గదిలో పడుకోపెట్టుకొని, ఆత్మను చంపుకొని సంసారం చేసిన కుటుంబాలు ఉన్నాయి. ఇందిరమ్మ ఇంటిలో మా హరీష్‌రావు లాంటి వ్యక్తి కాళ్లు పైకి పెట్టుకొని పడుకోవాలి. రసమయి బాలకిషన్, నాలాంటి వాళ్లు అయితే ఫరవాలేదు. సమైక్య రాష్ట్రంలో మేము ఇళ్లు నిర్మించామని చెప్పుకుంటున్న పార్టీలకు నేను ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నాను. పోషకాహారాన్ని మనం తింటాము. ఇల్లు అనగానే నాలుగు గోడలు కట్టి కప్పేయడం కాదు. అలాంటి ఇళ్లతో తెలంగాణా ప్రాంత ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మా ముఖ్యమంత్రి గారు గమనించి, తెలంగాణా రాష్ట్రం తేవడానికి రాష్ట్రంలో నలుమూలల తిరిగినప్పుడు ప్రజల కష్టాలను తెలుసుకొని ఆ రోజే వారు చెప్పారు. తెలంగాణా

రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణా రాష్ట్ర ప్రజలు ఆత్మగౌరవంతో బ్రతకాలని అన్నారు. కనీసం రెండు పడక గదులు, ఒక కిచెన్, ఒక బాత్‌రూమ్ నిర్మిస్తామని చెప్పారు. తెలంగాణా వస్తేనే కదా మీరు కట్టించేదని కొన్ని పార్టీలు ఆ రోజు అవహేళన చేసాయి. అయినా మా నాయకుడు మొక్కవోని దీక్షతో తెలంగాణా రాష్ట్రం సాధించారు. ఎన్నికల మేనిఫెస్టోలో, ఎన్నికల ప్రచారంలో ఆ రోజు చెప్పారు. ఈ తెలంగాణా రాష్ట్రంలోని నీడ లేని, గూడు లేని నిరుపేదలు ఆత్మగౌరవంతో, ఆత్మవిశ్వాసంతో బతకాలని ఆరోజు చెప్పారు. ఈరోజు గృహ నిర్మాణానికి బడ్జెట్‌లో వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించడం అంటే నిజంగా ముఖ్యమంత్రి గారికి చేతులు ఎత్తి నమస్కరిస్తున్నాను.

ఆ కాలనీలు ఆదర్శవంతంగా ఉండాలని, డ్రైనేజ్‌సిస్టమ్, రోడ్లు విద్యుత్ సౌకర్యం కల్పించి పేదవాడికి ఇళ్లు ఇస్తానని గొప్పగా చెప్పిన వ్యక్తి మా ముఖ్యమంత్రి గారు. తెలంగాణా రాష్ట్రం వస్తే తెలంగాణాని నవ తెలంగాణాగా, బంగారు తెలంగాణాగా చేస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. దానికి నిదర్శనం ఈ గృహనిర్మాణాలే అని మీ ద్వారా యావత్ సభకు తెలియజేస్తున్నాను. అదే విధంగా సోషల్ వెల్ఫేర్‌కి సంబంధించిన అంశం తీసుకుంటే, దళితులకు చాలా చేసాము, వాళ్లను అభివృద్ధిలోకి తీసుకొచ్చామని చాల మంది చెప్పారు. ఓటు బ్యాంకు రాజకీయాలు అధ్యక్షా. ఆ దళితులను, ఓటు బ్యాంకుగా చూసి వాళ్లకు కావలసిన అవసరాల మేరకు, ఎన్నికల ముందు మాట్లాడి తరువాత ఏ విధంగా పాలించారో అయిదు నిమిషాలు చెప్పదలచుకున్నాను. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, ఇంత కాలం గడిచిన తరువాత, మా ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని గతంలో చెప్పుకున్నారు. దళితులకు శాశ్వత పరిష్కారం చూపలేదు. ప్రజాకర్షణల పేరుతో ఆ రోజు ఎన్నికల ముందు చెప్పారు. ఎన్నికల తరువాత దళితుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. గత ప్రభుత్వాలు సమైక్య రాష్ట్రంలో సోషల్‌వెల్ఫేర్‌కు కేటాయించిన బడ్జెట్‌లకు ఇప్పుడు పది జిల్లాల తెలంగాణాలో కేటాయించిన బడ్జెట్‌కు చాలా తేడా ఉంది. గౌరవ ముఖ్యమంత్రి గారు, తెలంగాణా రాష్ట్రంలో నూటికి ఎనభై అయిదు శాతం బడుగు, బలహీన వర్గాల వారి అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తామని అనడానికి ఇది నిదర్శనం అధ్యక్షా. మా ముఖ్యమంత్రి గారు సంక్షేమ శాఖలన్నీ తన వద్ద పెట్టుకొని బడ్జెట్ రూపకల్పనలో పెద్ద పీట వేశారని చెప్పడానికి సోషల్ వెల్ఫేర్ బడ్జెట్ ఆదర్శమని మీ ద్వారా తెలియజేస్తున్నాను. గత ప్రభుత్వంలో సమైక్య రాష్ట్రంలో రూ. 8584 కోట్లు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. ఇప్పుడు పది జిల్లాల తెలంగాణా రాష్ట్రంలో రూ. 7574 కోట్లు దళితుల అభివృద్ధి కోసం కేటాయించడం జరిగింది. సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కె రూ. 4300 కోట్లు సమైక్యాంధ్ర రాష్ట్రంలో బడ్జెట్‌లో పెట్టడం జరిగింది. అప్పుడు రూ. 1724 కోట్లు ఈ తెలంగాణా ప్రాంతానికి పెట్టడం జరిగింది. ఇప్పుడు రూ. 3355 కోట్లు అంటే 87 శాతం సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు తరువాత దళితుల అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఇప్పుడు మనకు అది స్పష్టంగా ఈ బడ్జెట్‌లో కనబడుతుంది. రూ. 3888 కోట్లు ఎస్.సి హాస్టల్స్ కోసం పెట్టడం జరిగింది. అదే విధంగా స్కాలర్‌షిప్స్ కోసం రూ. 596 కోట్లు పెట్టడం అంటే నిజంగా గౌరవ ముఖ్యమంత్రి గారికి మా యావత్ దళితుల తరపున చేతులెత్తి నమస్కరిస్తున్నాను.

అధ్యక్షా, భూమి కొనుగోలు పథకం. దేశంలో ఎక్కడా లేని విధంగా గత ప్రభుత్వాలు దళితులకు భూమి ఇచ్చామని, ఆర్థికంగా అభివృద్ధి చేసామని చెప్పడం జరిగింది. దళితుల అభివృద్ధి విషయంలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది. దళితుల అభివృద్ధి జరగడం లేదు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచించి భూమి కొనుగోలు పథకం పెట్టారు. ఇది నిజంగా హర్షించదగ్గ విషయం. ఈ విషయంలో యావత్ తెలంగాణా రాష్ట్రం చేతులెత్తి ముఖ్యమంత్రి గారికి నమస్కరిస్తుంది. భూమి లేని నిరుపేదలకు మూడు ఎకరాల భూమిని కొనుగోలు చేసి ఇస్తామని అన్నారు. దానికి వెయ్యి కోట్ల రూపాయలు బడ్జెట్‌లో పెట్టారు. దీనిని విజయవంతం చేసే దిశగా గౌరవ ముఖ్యమంత్రి గారు ఉన్నారు అనడానికి ఈ వెయ్యి కోట్ల రూపాయలే నిదర్శనం. దళితులలో చాలా మంది పేదలున్నారు. గూడు, భూమి లేని వాళ్లున్నారు. భూమి కొనుగోలు పథకం ద్వారా, ఒక సంవత్సరం పూర్తిగా వ్యవసాయానికి పెట్టుబడి పెట్టి పంట వచ్చే వరకూ ప్రభుత్వమే ఖర్చు భరిస్తుందని చెప్పడం జరిగింది. తొండలు గుడ్లు పెట్టలేని భూమిని గత ప్రభుత్వాలు దళితులకు పంచింది. మీకు తెలుసు. సభలో ఉన్న చాలా మంది గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన వాళ్లం. గత ప్రభుత్వాలు ఏ విధంగా భూమిని పంచాయో తెలుసు. గౌరవ ముఖ్యమంత్రి గారు వ్యవసాయానికి ఉపయోగపడే విధంగా మూడెకరాల భూమితోబాటు నీటిసౌకర్యం, విత్తనాలు, ఎలక్ట్రిసిటీ సౌకర్యాలు కల్పించి పంట చేతికి వచ్చే వరకూ ప్రభుత్వమే బాధ్యత తీసుకుంటుందని చెప్పడం నిజంగా గర్వించదగ్గ విషయం. ఈ రాష్ట్రంలో చాలా సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ ఉన్నాయి. హాస్టల్స్‌లో భోజన

వసతి లేక చాలా మంది దళిత విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. దళితులు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి రుణపడి ఉన్నారని చెప్తాము. కొన్ని ఇబ్బందులు మాకున్నాయి. విదేశాలకు వెళ్లి చదువుకునే దళిత విద్యార్థులకు పది లక్షల రూపాయలు సహాయం చేస్తామని ప్రభుత్వం చెప్పింది. చాలా సంతోషం. ఏ ప్రభుత్వం ఇప్పటి వరకూ పట్టించుకోలేదు. కాని ఆ పది లక్షల రూపాయలు సరిపోవు కాబట్టి దానిని ఇరవై అయిదు లక్షల రూపాయలకు పెంచితే బాగుంటుందని మనవిచేస్తున్నాను. విదేశాలలో ఉన్న దళితుల చదువు కోసం ఈ బడ్జెట్‌లో రూ. 50 కోట్లు పెట్టడం హర్షించదగ్గ విషయం. అదే విధంగా కళ్యాణ లక్ష్మి పథకం. పేద దళితులకు ఇళ్లు, భూమి ఇస్తున్నాం. పేద దళితులు ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అలాంటివి జరగకుండా ఉండాలని ఒక మంచి ఉద్దేశ్యంతో మా ముఖ్యమంత్రి గారు కళ్యాణ లక్ష్మి పథకానికి సంబంధించి ఈ బడ్జెట్‌లో నిధులను కేటాయించడం అంటే నిజంగా దళితులు రుణపడి ఉన్నారని తెలియజేస్తున్నాను. ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ అధ్యక్షా. సబ్‌ప్లాన్ ద్వారా ఎస్.సి, ఎస్.టిలను అభివృద్ధి చేస్తున్నామని గత ప్రభుత్వం చెప్పింది. ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్‌కి సంబంధించి గతంలో ఏమి చేశారో యావత్ తెలంగాణా రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు, గౌరవ సభ్యులకు తెలుసు. ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ క్రింద ఉన్న డబ్బును అవుటర్ రింగ్ రోడ్‌కి, ట్యాంక్ బండ్‌కి రంగులు వేయడానికి, ఇతరత్రా వాటికి వినియోగించారు తప్ప దళితుల అభివృద్ధి కోసం ఏనాడు గత ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయలేదు. ఇప్పుడు ఎస్.సిలకు బడ్జెట్‌లో రూ. 7579 కోట్లు కేటాయించడం అంటే ముఖ్యమంత్రి గారికి చేతులెత్తి నమస్కరిస్తున్నాను. ఈ డబ్బుని ఎస్.సి అభివృద్ధి శాఖ ద్వారా ఖర్చుపెడతామని చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రి గారు దళితులపై అవగాహనతో ఇవన్నీ చేయడం జరుగుతుంది. దళితుల అభ్యున్నతి కోసం భూమి కొనుగోలు పథకం, కళ్యాణ లక్ష్మి పథకం, ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ వంటివి రూపకల్పన చేసి, తెలంగాణా రాష్ట్రంలోని దళితుల అభివృద్ధి కోసం కంకణం కట్టుకొని పనిచేస్తున్నందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి చేతులు ఎత్తి నమస్కరిస్తున్నాను. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సంక్షేమ హాస్టల్స్ పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నాయి. వాటిని దశల వారీగా గురుకుల పాఠశాలలుగా చేస్తే తెలంగాణా రాష్ట్రంలో ఉన్న దళితులు అభివృద్ధి చెందుతారని మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో ఉన్న దళితులకు ఏకైక ఆయుధం చదువు, ఆరోగ్యం. వారు మొదటి నుండీ వెనుకబడి ఉన్నారు. వీరికి ఏ ఆసరా లేదు. వేరే కమ్యూనిటీ వాళ్లు ఆర్థికంగా స్థిరపడి ఉన్నారు. ఇండస్ట్రీలు పెట్టుకున్నారు. దళితులకు చేయూతనిచ్చి ముందుకు నడిపించే విధంగా ఉండాలి.

**1.00 మ.** బంగారు తెలంగాణ, నవ తెలంగాణ తెస్తామని చెబుతున్నందున దళితులను ఇంకా ముందు నడిపించాల్సిన బాధ్యత గౌరవ ముఖ్యమంత్రి గారిపైన ఉన్నది. సంక్షేమ హాస్టళ్లను దశలవారీగా గురుకుల పాఠశాలలుగా మారిస్తే తెలంగాణ రాష్ట్రంలోని దళితులు ముందుకు వెళతారని గౌరవ ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు మంచి విద్యను అందించడంతోబాటు మంచి భోజన సౌకర్యం కూడా ఉంటుంది. సంక్షేమ హాస్టళ్లకు దొడ్డు బియ్యం కాకుండా సన్న బియ్యం ఇస్తామని ఇటీవలే ముఖ్యమంత్రిగారు సభలో చెప్పారు. అందుకు బీసీ వర్గాలతోబాటు ఎస్సీ, ఎస్టీ వర్గాలు ముఖ్యమంత్రి గారికి రుణపడిఉన్నాయి. ప్రతి జిల్లాలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ వరకు బాలబాలికలకు హాస్టళ్లు ఉన్నాయి కానీ కూలీనాలీ చేసుకొనే పేదలు తమ పిల్లలను ఇంటర్మీడియట్‌పూర్తయిన తరవాత డిగ్రీ చదివించలేక కూలీకి పంపడం లేదా పెళ్లిళ్లు చేసి పంపుతున్నారు. 18 సంవత్సరాలు నిండిన వారికి పెళ్లిళ్లు చేయాలి కానీ 16 సంవత్సరాల పిల్లలకు పెళ్లిళ్లు చేస్తున్నారు. తద్వారా బాల్యవివాహాలను కూడా నివారించినట్లవుతుంది కాబట్టి ప్రతి జిల్లాకు బాల బాలికలకు వేరుగా డిగ్రీ గురుకుల కళాశాలలు స్థాపించాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

అలాగే గురుకుల పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత చాలా ఉంది. సుమారు 1200 మంది పార్ట్‌టైం టీచర్లు గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్నారు కాబట్టివారి సర్వీసులను రెగ్యులరైజ్‌చేస్తే విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుంది. కాబట్టి ఆ దిశలో ముఖ్యమంత్రిగారు పరిశీలించి చర్యలు తీసుకోవాలి. ఉన్నత విద్యనభ్యసించే దళిత విద్యార్థులకు హైదరాబాదు, వరంగల్లు వంటి నగరాలలో అధునాతన సౌకర్యాలతో హాస్టళ్లు నిర్మించాలి. బీసీ హాస్టళ్లకు మెస్‌లున్నాయి కానీ ఎస్సీ హాస్టళ్లకు మెస్‌లు లేవు. విద్యార్థులకు సరైన తిండి లేక, అర్థాకలితో చదువులు కొనసాగిస్తున్నారు. ఉన్నత విద్యనభ్యసించే దళిత విద్యార్థులకు హైదరాబాదు, వరంగల్లుతోబాటు రాష్ట్రంలోని ప్రధాన నగరాలు, పట్టణాలలో అధునాతన సౌకర్యాలతో హాస్టళ్లు నిర్మించినచో వారికి ఎంతో మేలు జరుగుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ, పీజీ చదువుతున్న ఎస్సీ విద్యార్థులకు హాస్టల్స్ నిర్మించి వసతి, భోజన సౌకర్యం కల్పించినచో బాగుంటుంది. ఎస్సీ విద్యార్థులకు సాధారణంగా

వారి శారీరక నిర్మాణం దృష్ట్యా శక్తియుక్తులు ఉంటాయి కాబట్టి వారికి ప్రత్యేకంగా ఒక రెసిడెన్షియల్ స్పోర్ట్స్ స్కూల్ ప్రతి జిల్లాలో ఏర్పాటుచేయాలి లేదా రాష్ట్రరాజధానిలో అయినా ఏర్పాటుచేయాలి. ఆ విధంగా వచ్చిన అవకాశం వినియోగించుకున్న ఎస్సీ సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థులైన పూర్ణ, ఆనంద్‌లు ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి రాష్ట్రానికి గర్వకారణమయ్యారు. అదే విధంగా దళితులకు ఫైన్ ఆర్ట్స్ కళాశాల ఏర్పాటుచేసినచో వారు ఆయా లలితకళల్లో ప్రావీణ్యం సంపాదించడానికి అవకాశముంటుంది.

మండల కేంద్రాలలోని ఎస్సీ కాలనీలలో అన్ని సౌకర్యాలు కల్పించిన అంబేద్కర్ విజ్ఞాన కేంద్రాలు ఏర్పాటుచేస్తే బాగుంటుంది. దళిత విద్యార్థులకు ఎటువంటి వ్యాపకం లేకపోవడంతో దుర్వ్యసనాలకు అలవాటవుతున్నారు. దళితవాడలను ఆధునీకరించాలని ముఖ్యమంత్రి గారి కల కావున ఆ దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకొంటే దళితులకు ఉపయోగపడుతుంది. ఎస్సీ కాలనీలలో కంప్యూటర్లు సహా అన్ని సౌకర్యాలతో అంబేద్కర్ విజ్ఞాన కేంద్రాలు ఏర్పాటుచేయాలి. ఆ విధంగా చేసినచో దళిత సమాజాన్ని, సామాజిక పరిణామాల నుంచి దూరంగా ఉంచే విధంగా ఉంటుంది. దళితుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన దళిత విద్యార్థులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నగదు ప్రోత్సాహకాలు అందించాలి. దళితులను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడానికి ముఖ్యమంత్రి గారు ఆలోచిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నుంచి మార్జిన్ మనీ అందిస్తామని చెప్పారు. పరిశ్రమలు స్థాపించాలనుకొనే దళితులను ప్రోత్సహించడం కోసం వెంచర్ క్యాపిటల్ ఫండ్‌ను ఏర్పాటుచేయాలి.

గత ప్రభుత్వాల లోపభూయిష్ట విధానాల వలన ప్రాథమిక విద్యారంగాన్ని మూలనపడేసినందున ప్రధానంగా నష్టపోయినది దళితులే. అందుకే కె.జి. నుంచి పి.జి.వరకు ఉచిత విద్య అందించాలని నిర్ణయించినందున ఏకోపాధ్యాయ పాఠశాలలో అదనపు సిబ్బందిని సర్వశిక్షా అభియాన్ పథకం కింద నియమించి డేకేర్ సెంటర్లు, ఇంగ్లీష్ మీడియం పాఠశాలలుగా మారిస్తే వారికి ప్రయోజనం కల్పించినట్లవుతుంది. ఈ ప్రభుత్వం దళిత పక్షపాత ప్రభుత్వం, వారి కోసం అహర్నిశలు శ్రమించే ప్రభుత్వమని స్పష్టంగా అర్థమవుతుంది. కాబట్టి దళితులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

తెలంగాణలో మైనారిటీలు చాలా పెద్ద సంఖ్యలో ఉన్నారు. అన్ని మతాలు, కులాలు కలిసి జీవించే రాష్ట్రం తెలంగాణ. అన్ని వర్గాలు, కులాల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చినపుడే తెలంగాణ రాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందుతుంది. గత ప్రభుత్వాలు మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూశాయి కానీ వారి అవసరాలను ఏనాడూ పట్టించుకొన్న పాపాన పోలేదు, బడ్జెట్‌లో తగిన విధంగా కేటాయింపులు చేయలేదు. కానీ మొదటిసారిగా మన ప్రభుత్వం రూ.1000కోట్లు బడ్జెట్‌లో పొందుపరచడం నిజంగా హర్షించదగిన విషయం. మైనారిటీలలోని అణగారిన వర్గాలకు షాదీ ముబారక్‌తోబాటు ఇతర సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. వక్ఫ్ బోర్డు ఆధీనంలోని భూములను, ఆస్తులను పరాధీనం చేసి మైనారిటీలకు దక్కకుండా గత ప్రభుత్వాలు చేశాయి. వక్ఫ్ ఆస్తులను పరిరక్షిస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. మైనారిటీలకు విద్యా, ఉద్యోగాలలో 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ముఖ్యమంత్రి గారు ఎన్నికలకు ముందు హామీ ఇచ్చినందున అందుకు అనుగుణంగా కమిటీ వేస్తామని చెప్పారు. మైనార్టీల సంక్షేమాన్ని ప్రభుత్వం బాధ్యతగా తీసుకుంది. సచార్ కమిటీ సూచనలకు అనుగుణంగా ముస్లింల అభివృద్ధికి ప్రభుత్వం పథకాలు ప్రవేశపెట్టనుండడం గర్వించదగిన విషయం. సమైక్య రాష్ట్రంలో సీమాంధ్రకు చెందిన ముఖ్యమంత్రుల అండదండలతో వక్ఫ్ ఆస్తులను అమ్మడంతోబాటు భూకబ్జాలు చేశారు. అదే విధంగా ల్యాంకో హిల్స్‌కు వక్ఫ్ భూములు కేటాయించినందున వాటిని వెనక్కి తీసుకోవాలని ముఖ్యమంత్రి గారు పట్టుదలగా ఉన్నారు.

రాష్ట్రంలో బీసీ వర్గాలలోని కులవృత్తులు నిర్వహిస్తున్న వారు చాలా ఇబ్బందులలో ఉన్నారు. సీమాంధ్ర పాలనలోని గత ప్రభుత్వాలు కులవృత్తులను చిన్నచూపు చూడడం వలన కులవృత్తులు నిర్వహించేవారు ఇబ్బందులు పడిన మాట వాస్తవం. ప్రస్తుత ప్రభుత్వం, ముఖ్యమంత్రి గారు కుల వృత్తులకు పూర్వ వైభవం తీసుకురావలనే ఆలోచనతో మహత్తరమైన ప్రణాళికలను తయారు చేశారు. మైనర్ ఇరిగేషన్‌ను పునరుద్ధరిస్తే కులవృత్తులు కూడా అభివృద్ధి చెందుతాయి. కుల వృత్తిదారులకు పని దొరుకుతుందని గౌరవ ముఖ్యమంత్రి ఆలోచించారు.

**1.15 మ.** ఒక ఊరికి పిల్లను ఇవ్వాలంటె, నీటి సౌకర్యం వుందా? ఆ ఊరిలో చెరువు వుందా? అని ఆలోచించేవారు. చెరువు, నీటిని చూసి, సంబంధాలు అందుకునేవారు. నీరు వుంటె, బాగుపడుతుందని, మెరుగు అవుతుందని అప్పుడు ప్రజలు ఆకాంక్షించేవారు. అందుకే కాకతీయులు నిర్మించిన పురాతన చెరువులు, మైనర్ ఇరిగేషన్ పేరున మరమ్మత్తు చేయడం

జరుగుతున్నది. గత సమైఖ్య ఆంధ్రలో చిన్న చూపు చూసి వాటిని ఎండ పెట్టారు. అందుకనే చెరువుల సామర్థ్యాన్ని పెంచడానికి పూర్వ వైభవాన్ని తేవడానికి చెరువుల పూడిక తీత చేపట్టారు. బిసి, అన్ని వర్గాలకు మంచి అవకాశాలున్నాయి. రాష్ట్రంలో 50 శాతం బిసిలు వున్నారు. ఎవరూ పట్టించుకోలేదు. గౌడ కులస్థులు, కుల వృత్తులు ముందుకు తీసుకుపోయే విధంగా గౌరవ ముఖ్యమంత్రిగారు ఆలోచిస్తున్నారు. సమైఖ్యాంధ్ర రాష్ట్రంలో, సమైఖ్యాంధ్రులు వారి బిజినెస్‌లో ముందుకు పోవడానికి కల్లును నిషేధించారు. తెలంగాణా ప్రాంతంలో గౌరవ ప్రదమైన గౌడ కులస్తులు, గౌరవంగా బ్రతికే విధంగా దుకాణాలను తెరిపించారు. కుల వృత్తుల వారు ఆర్థికంగా వృద్ధి చెందుతారు. వడ్డర, చాకలి, మంగలి, కుమ్మరి, కమ్మరి, అన్ని వృత్తుల వారు కూడా ఆర్థికంగ ముందుకు పోవడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రణాళికలు తయారు చేశారు. ఈరోజు కొన్ని కులాలు కనుమరుగయ్యాయి. చేతి వృత్తుల వారు ఇబ్బందిపడే పరిస్థితి వుంది. పొట్ట చేత పట్టుకుని వలసలు పోతున్నారు. ఇండస్ట్రియల్ డెవలప్ చేయాలనే ఉద్దేశ్యంతో, ఇండస్ట్రి కారిడార్‌గా వరంగల్ జిల్లాను ఎన్నుకున్నారు. దాంట్లో భాగంగా టెక్స్‌టైల్ పార్కు ఇస్తామని చెప్పారు. వరంగల్ జిల్లా తరపున చేతులు ఎత్తి ముఖ్యమంత్రిగారిని నమస్కరిస్తున్నాను టెక్స్‌టైల్ పార్కు రావడం వల్ల వరంగల్ అభివృద్ధి చెందుతుంది. వరంగల్ జిల్లాలో ఆజంజాయి మిల్లు వుండేది. దీనిపై చాలా కుటుంబాలు ఆధారపడి వుండేవి. ఆ మిల్లు మూత పడింది. రియల్ ఎస్టేట్ పేరుతో అమ్ముకోవడం జరిగింది. ముఖ్యమంత్రి గారు టెక్స్‌టైలు పార్కు ఇస్తే, దాదాపు 30 వేల దుందికి డైరెక్టుగా, ఇండైరెక్టుగా భృతి కలుగుతుంది. వరంగల్ పరిశ్రమలకు అనువైన ప్రదేశము. అక్కడ ఎయిర్‌పోర్టు వుంది. దాని ద్వారా ఈ రాష్ట్ర రాజధాని తరువాత, రాజధాని వరంగల్ అనుకుంటున్నావము. దానిని అభివృద్ధి చేస్తున్నందుకు ముఖ్యమంత్రిగారికి వరంగల్ ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నాను. చేతి వృత్తుల వారికి పూర్వ వైభవాన్ని కల్పించాలి. విశ్వ బ్రాహ్మణులు, రజక, వడ్డర, కమ్మరి, కుమ్మరి, సాలె,వారికి పని కల్పించే విధంగా, బడ్జెట్‌లో పొందుపర్చడం జరిగింది. గత ప్రభుత్వం వీరిని , వీర సహకార సంఘాలకు ఒక్క రూపాయి కూడా బడ్జెట్‌లో పెట్టలేదు. దాదాపు ఉప్పర సంఘానికి 6 కోట్ల 30 లక్షలు, నాయి బ్రాహ్మణ సంఘానికి 25 కోట్ల 4 లక్షలు, వాల్మీకి సంఘానికి 6 కోట్ల 30 లక్షలు మేదర సంఘానికి6 కోట్ల 20 లక్షలు బడ్జెట్‌లో పొందుపర్చడం జరిగింది. ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నందుకు మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి బిసి సంక్షేమ సంఘం తరఫున నమస్కరిస్తున్నాను. ఈ బడ్జెట్‌లో అన్ని కులాలకు ఉపయోగపడే విధంగా, బిసి విద్యార్థులకు హాస్టల్ నిర్మాణం, స్టడి సర్కిల్స్ కోసం మార్జిన్ మని80 కోట్లు పెట్టడం కూడా జరిగింది. కులవృత్తుల వారికి సహకరించే విధంగా 86 వేల కోట్లు పెట్టారు. ఏది ఏమైనా, గత ప్రభుత్వం సమైఖ్యాంధ్ర రాష్ట్రంలో ఈ ప్రాంతంపట్ల చూపిన వివక్షను పారద్రోలడానికి, నూటికి 85వ భాగం బలహీన వర్గాలను అభివృద్ధిలో ముందుకు తేవడానికి, నవ తెలంగాణ బంగారు తెలంగాణ చేయాలని, ముందుకు పోతున్నందుకు ముఖ్యమంత్రిగారికి, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. అన్ని వర్గాలను అభివృద్ధి చేయాలని, సంక్షేమ పథకాలు వున్నాయంటే, స్పష్టంగా అర్థం అవుతున్నది. ముఖ్యమంత్రిగారు రాష్ట్రంలో వున్న అట్టడుగు వర్గాల ప్రజల మనిషి, ముఖ్యమంత్రిగారు ప్రజలకోసం ముందుకు వెళ్లే మనిషి. 200 రూపాయల పెన్షన్‌ను ఆసరా పథకం ద్వారా వెయ్యి రూపాయలు చేయడం జరిగింది. వికలాంగులకు రు.1500 చేశారు. గ్రామాలకు, మండలాలకు వెళ్లి ఇస్తే, చాలా సంతోషంగా వున్నారు. ముసలివారు ఆత్మస్థైర్యముతో వున్నారు మా పెద్ద కొడుకు పంపించాడని అంటున్నారు. పెద్ద కొడుకు లేకున్నా, ప్రభుత్వ ఆసరా వుందని, భరోసా వుందని అంటున్నారు.. మహిళలు, వితంతువులు, వికలాంగులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, సంతోషంగా వున్నారు. ఇప్పుడు 10 నెలల బడ్జెట్ వుంది. 10 నెలల బడ్జెట్‌లో 87 శాతం , 76 శాతం అధికంగా కోట్ చేయడం జరిగింది. నవ తెలంగాణా, బంగారు తెలంగాణా కావడానికి ఈ బడ్జెటే సాక్ష్యం .

శ్రీమతి ఎ. రేఖా నాయక్ (ఖానాపూర్): అధ్యక్షా, ఈరోజు తొలి బడ్జెట్ సమావేశంలో ఒక గిరిజన మహిళగా నాకు అవకాశం ఇచ్చిన తమరికి, గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు చెప్పుతున్నాను. గత ప్రభుత్వం ఎన్నో మాటలు చెప్పుకుంటూ ఎంతో చేశామని, ఎస్టి లకు ఎంతో చేశామని చెపుతూ వెళ్లారు. కాని మా జీవితాలు మాత్రము మారలేదు. ఈ ప్రభుత్వం మాకు ఒక బరోసా ఇచ్చింది. ఈ హౌసులో వున్న ప్రతి ఒక్క మెంబరుకు ఎస్‌టి తండాలున్నాయి. ఎక్కడ చూసినా మా జీవితాలలో వెలుగు రాలేదు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత మా జీవితాలు మారాయి. మా గురించి ఆలోచించే దేవుడు ఎక్కడ వున్నాడో తెలియదు కాని, దేవుడి రూపంలో వచ్చిన ముఖ్యమంత్రిగారికి మేము ధన్యవాదాలు గిరిజన బిడ్డల తరఫున తెలుపుతున్నాను. గత ప్రభుత్వంలో బిడ్డలను ఒక గొర్రె, మేక అమ్ముకున్నట్లు మా బడ్డలను అమ్ముకుంటె, పట్టించుకునే నాథుడు

లేకుండె. మీ కాన్స్టిట్యుయెన్సిలో మీరు చూశారు. అక్కడ పిల్లలను అమ్ముకుంటారు. బతకడానికి తిండి లేక మా బిడ్డలను అమ్ముకుంటె, సునితా లక్ష్మారెడ్డిగారు , మంత్రిగా వుండి ఒక్క రోజు కూడా పిల్లలను ఎందుకు అమ్ముకున్నారు అని పట్టించుకోలేదు . ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాము అన్నారు. ఎస్టి లకు సబ్ప్లాను కింద కోట్ల రూపాయలు రిలీజ్ చేశామని అన్నారు. ఎక్కడ రిలీజ్ చేశారు? ఫండ్సు అంతా ఎక్కడ పెట్టారు? గొప్పగా చెప్పడం కాదు. వాస్తవాలకు వెళ్లాలి. ఈరోజుకే వాస్తవంగా మా గుడిసెలు అలాగే వున్నాయి. జీవితాలు అలాగే వున్నాయి. గుడిసెలలో మా గిరిజనులు, లంబాడి బిడ్డలు అలాగే బతుకుతున్నారు. ఈరోజు కళ్యాణ లక్ష్మి స్కీము తీసుకువచ్చి మాకు ఒక బరోసా ఇచ్చారు. పిల్లలను ఎందుకు అమ్ముకుంటున్నారని, కళ్యాణ లక్ష్మి పథకాన్ని ఇచ్చి తోడుగా వుంటానని, గౌరవ ముఖ్యమంత్రిగారు భరోసా ఇచ్చారు.

**లంబాడి భాషలో మాట్లాడారు.........................**

అంటే, గతం 60 సంవత్సరాలుగా పాలకులు ఎవరూ, మాగురించి ఆలోచించలేదు. కళ్యాణ లక్ష్మి కార్యక్రమాన్ని పెట్టి పిల్లలను అమ్ముకోకూడదని చెప్పారు. ఆయనకు మీరు సభకు వెళ్లి, చేతులెత్తి దండం పెట్టి ధన్యవాదాలు చెప్పాలని నన్ను పంపించారు. కళ్యాణ లక్ష్మి పెట్టడం గాని, 12 పర్సెంటు రిజర్వేషన్ ఇవ్వడం గాని, మూడు ఎకరాలు భూమి ఇవ్వడం కాని, ఇలాంటివి గత ప్రభుత్వాలు మా గురించి ఆలోచించలేదు. మా గురించి ఆలోచించి గ్రామ పంచాయితిలుగా చేశారు. కొన్ని ఫొటోలు మీద్వారా నేను సంపిస్తాను. ఇళ్లు ఇచ్చామని రోడ్లు ఇచ్చామని గొప్పగా చెప్పుతున్నారు . మా గుడిసెలలో పడుకుంటే అక్కడ నుంచి పంది, ఇక్కడ నుంచి కుక్కలు దూరుతాయి. మా బతుకులు ఇలా వున్నాయి చూడండి అధ్యక్షా. ఇప్పటికి రోడ్లు ఎలా వున్నాయి, ఇళ్లు ఎలా వున్నాయి, గుడిసెలు మా బతుకులు ఎలా వున్నాయో, చూడండి? బిడ్డలను అమ్ముకుని ఆరోజు వస్తే, మేము ఒక అమ్మాయిని, ఒక అక్కను, చెల్లెలు వస్తే అక్కడికి వెళ్లి, అడిగితే, మా జీవితాలు చూడండి అని అన్నారు. ఆ 4 ఛానెల్ను కూడా తీసుకెళ్లాను. ఇప్పుడే ఒక బిడ్డను అమ్ముకుని వస్తున్నానని చెప్పింది ఖచ్చితంగా కళ్యాణ లక్ష్మి, 12 పర్సెంటు రిజర్వేషన్, 3 ఎకరాలు భూమి ఇస్తామనే బరోసా ఇచ్చింది. గ్రామ పంచాయతీలను కచేస్తామని చెప్పారు . గత ప్రభుత్వాలు కేవలం మాటలు చెప్పారు. మాకు ఎవరూ పట్టించుకోలేదు.. గ్రామ పంచాయతీలను చేయడం వల్ల మా బతుకులు మారుతాయన్న బరోసా మాకు వుంది. కేవలం మాటలు చెప్పుకుంటూ పబ్బం గడిపారు. ఒట్లకు మమ్మల్ని వాడుకున్నారు . మా బిడ్డలు చదువుకోలేని పరిస్థితిలో వున్నారు. యూనివర్సిటీలో అడ్మిషన్స్ లేవు. ఒక గిరిజన యూనివర్సిటిని, కొమురం భీం పేరు మీద పెడితే చాలా బాగుంటుంది. అదిలాబాదు జిల్లా, వాస్తవంగా వెనుకబడిన జిల్లా. తెలంగాణ ముందుకు తేసుకువచ్చేటట్లు, మా జీవితాలు ముందుకు తీసుకుపోయేటట్లు, యూనివర్సిటిని ఇస్తే చాలా బాగుంటుందని ముఖ్యమంత్రిగారిని కోరుచున్నాను. ఇక్కు లో 4 వేలు జీతాలు వున్నాయి. గౌరవ ముఖ్యమంత్రిగారు ఆలోచిస్తే చాలా బాగుంటుంది. అది సరిపోదు. సాలరీస్ ఎక్కువగా పెంచితే బాగుంటుంది. ముఖ్యమంత్రిగారు ఎవరూ ఆలోచించనట్లు, చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారు వెయ్యి రూపాయలు పెన్షన్ ఇచ్చామని చెప్పుతున్నారు. ఈ గవర్నమెంటులో మేము ఎం.ఎల్.ఎ.గా వుండడం గర్వంగా ఫీలు అవుతూన్నాను. ఎందుకంటె, మా ముఖ్యమంత్రిగారు ఇక్కడికి రావడానికి మాకు అవకాశంఇచ్చారు. నా గ్రామ గిరిజనులకు ధన్యవాదాలు చెప్పుతున్నాను. ఈ అవకాశం ఇచ్చిన తమరికి ధన్యవాదాలు.

Mr. Speaker:- The house is adjourned to meet again tomorrow at 10.00 am.

(Then the house is adjorned at 1-30 pm to meet again tomorrow at 10.00 am. on Wednesday, the 19th November, 2014)

*****

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."